# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 47 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 08 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 47 08-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-





వక్ఫ్ చట్టంపై సుప్రీం విచారణ 3లో..


## పెరిగిన గ్యాస్ ధర

**సిలిండర్‌పై రూ.50 పెంచిన కేంద్ర ప్రభుత్వం**



కేంద్ర ప్రభుత్వం గృహావసరాల వంటగ్యాస్ నియోగదారులకు షాక్ ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ తాజాగా గ్యాస్ సిలిండర్ల ధరను భారీగా పెంచినట్టు ప్రకటించింది. ఒక్కో సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం జరుగుతున్నట్టు తెలిపింది. కొత్త రేట్లు అమలులోకి రావడం ఈ కొత్త రేట్లు మంగళవారం తెల్లవారు జాము నుంచి


- తరువాయి 2లో..




## దిమ్మ తిరుగుతున్న నిమ్మ ధర

**ఎండల్లో తిరిగితే వడదెబ్బ బారిన పడకుండా నిమ్మకాయలు ఎక్కువగా వాడతారు. ఈ ప్రభావంతో నిమ్మకాయల ధర పెరుగుతోంది. ఏపీ రాష్ట్రంలో ఏలూరు, రాపూరు, దెందులూరు, తెనాలి, హోల్‌సేల్ మార్కెట్లకు రోజూ 2 వేల క్వింటాళ్ల దాకా నిమ్మకాయలు వస్తున్నాయి. వేసవికాల ఎండలు భగభగమండుతున్నాయి. ఏప్రిల్ లోనే ఈ రేంజ్ లో ఇలా ఉంటే మేలో ఇంకేలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.**

అమరావతి ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సహజంగా వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు నిమ్మకాయలు ఎక్కువగా వాడతారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నిమ్మకాయల ధర మోత మోగుతుంది. గత నెలలో క్వింటా రూ. 6 వేల ఉన్న ధర ప్రస్తుతం 12 వేలకు పెరిగింది. ఎండలు, వడగాల్పులు పెరిగే కొద్దీ ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఏపీలోని


- తరువాయి 2లో..




## ఆహారకల్తీలో టాప్‌లో తెలంగాణ, ఆంధ్ర

**రెండో స్థానంలో తెలంగాణ.. నాలుగో స్థానంలో ఆంధ్రప్రదేశ్**

అమరావతి ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఆహార భద్రత అధికారులు గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార నమూనాల్లో సగటున 22 శాతం కల్తీవే ఉండటం గమనార్హం. 2021-24 మధ్య దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార పదార్థాల నమూనాలు, అందులో కల్తీవిగా తేలిన నమూనాల వివరాలను కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ రాష్ట్రాల వారీగా ఇటీవల పార్లమెంటుకు నివేదించింది. ఈ లెక్కల ప్రకారం ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. తెలంగాణలో సేకరించి పరీక్షించిన ప్రతి 100 నమూనాల్లో 14 కల్తీ ఆహారంగా తేలుతున్నాయి. తమిళనాడు 20 శాతం సగటుతో దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానంలో ఉంది. కేరళ 13.11 శాతం, ఆంధ్రప్రదేశ్ 9 శాతం, కర్ణాటక 6.30 శాతంతో వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

## అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీ

**అమరావతిలో మెగా హెల్త్ హబ్ : సిఎం చంద్రబాబు వెల్లడి**

అమరావతి ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై సిఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఈ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీని పైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు వైద్యారోగ్య శాఖలో ఖర్చు చేస్తున్నామని, ఆశించిన ఫలితాలు మాత్రం రావడం లేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని, అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 - 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీస్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు.


- తరువాయి 2లో..


## అమరావతి అభివృద్ధికి రూ.4200 కోట్లు విడుదల

**అభివృద్ధి దిశగా అమరావతికి కేంద్రం బలమైన మద్దతు**



అమరావతి ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి ఊపు వచ్చింది. గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకునేలా కేంద్ర


- తరువాయి 2లో..


## మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా..

**ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్నాకే మళ్లీ ప్రజల ముందుకు..**
**"మనఇల్లు - మన లోకేష్" కార్యక్రమంలో లోకేష్**

మంగళగిరి ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా, భారతదేశంలో నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని చేసే బాధ్యత నేను తీసుకుంటానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనఇల్లు %-% మనలోకేష్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు 3వరోజు యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231మందికి, పద్మశాలి బజార్ కి చెందిన 127మంది పేదలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... "2019 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల్లో మీ ముందు నిలబెడ్డా, నియోజకవర్గంపై పెద్దగా అవగాహన లేదు, మీ సమస్యలు తెలుసుకోలేకపోవడం, కేవలం ఎన్నికలకు 21రోజుల ముందు రావడంతో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. ఓడినరోజు కొంచెం బాధ పడ్డా. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది, మంగళగిరి ప్రజలకు సేవ


- తరువాయి 2లో..


## సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబి

**ముధురైలో ముగిసిన సీపీఎం 24వ అఖిల భారత మహాసభలు**

**ఎంఏ బేబీ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్**

**ఎంఏ బేబీకి శుభాకాంక్షలు తెలిపిన నేతలు**



సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళకు చెందిన మరియం అలెగ్జాండర్ బేబీ (ఎంఏ బేబీ) ఎన్నికయ్యారు. ఈ నెల 2వ తేదీ నుంచి మధురైలో జరుగుతున్న సీపీఎం 24వ అఖిల భారత మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయనను పార్టీ కొత్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాశ్ కారత్ ప్రతిపాదించారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ ఎన్నికైనట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. సీతారాం ఏచూరి మరణానంతరం ఆ పదవికి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. ఆయనకు పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి రాజకీయాలపై ఆసక్తి కలిగిన ఎంఏ బేబీ.. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలలో వివిధ పదవుల్లో కొనసాగారు. 1986 నుంచి 98 వరకు సీపీఎం రాజ్యసభ సభ్యుడిగా, 2005 నుంచి 2016 వరకు రెండు విడతలు ఎమ్మెల్యేగా, 2011 నుంచి ఐదేళ్ల పాటు కేరళ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2012 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2014లో లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

## నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు బంద్




అమరావతి ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ లో సోమవారం నుంచి నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు నిలిచిపోయాయి. తమకు రావాలసిన బకాయిలు చెల్లించాలని వివిధ దశల్లో నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం ఆందోళనలు చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్లకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ వినతిపత్రాలు ఇచ్చింది. సుమారు రూ.3,500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆసుపత్రుల సంఘం చెబుతోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో వైద్యసేవలు నిలిపి వేయాల్సి వచ్చిందని సంఘాలు అంటున్నాయి. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సుమారు 2,500 కోట్ల రూపాయల వరకు బకాయిలు పెట్టిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రేపో మాపో ఆసుపత్రుల యజమానుల సంఘాన్ని చర్చలకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. కాగా రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవలను సోమవారం నుంచి నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్


- తరువాయి 2లో..




## అరకు పర్యటనలో పవన్ కల్యాణ్

విశాఖపట్నం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)ష

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడు, రేపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ రోజు ఉదయం హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి 8 గంటలకు విశాఖపట్నం చేరుకన్నారు. . అక్కడి నుంచి రోడ్డుమార్గంలో అరకు లోయ నియోజకవర్గంలోని డుంబ్రిగుడ మండలం చాపరాయికి ఉదయం 11 గంటలకు చేరుకోనున్నారు. కాగా నేడు అరకు లోయలో "మహా సూర్య వందనం" నిర్వహిస్తున్నారు. సుమారు 20 వేల మంది గిరిజన విద్యార్థులతో 108 సార్లు సూర్య నమస్కారాలు చేయించనున్నారు.వరల్డ్ రికార్డు నమోదు అయ్యే అవకాశం ఉంది. "మహా సూర్యవందనం"కు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి హాజరుకానున్నారు. ఈ పర్యటన లో భాగంగా,పెదపాడు గ్రామాన్ని సైతం ఆయన సందర్శించి, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అక్కడే, ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు. అనంతరం డుంబ్రిగుడకు చేరుకుంటారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. అల్లూరి జిల్లాకు మంజూరు చేసిన సుమారు 200 రోడ్ల నిర్మాణాలను వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత అరకులోయ వెళ్లి ఏపీటీడీసీ హరిత రిసార్ట్స్‌లో రాత్రికి బస చేసే అవకాశం ఉంది. ఇక, రేపు (మంగళవారం) ఉదయం 10 గంటలకు అరకులోయ మండలం సుంకరమెట్ట సమీపంలోని


- తరువాయి 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# నీటి విలాపం

%'నీటి పేరు వింటేనే నిలువునా తడిసిపోతాం/ నీరంటేనే జలజలలాడిపోతాం/ నీటితనంలో ప్రాణులం/ నిత్యజీవన తేజో విరాజితులమౌతాం' అంటారు ప్రొ.ఎన్.గోపి. కాల్వలై, వాగులై, వంకలై, నదులై, సముద్రాలై భూమిని జలచర్మధారిణిగా మార్చేసింది నీరు. కూర్చుని తింటే కొండలైనా తరిగిపోతాయంటారు పెద్దలు. వాడుకోవడమే తప్ప చుక్క నీటిని కూడా పొదుపు చేయలేని మనం%ొ% తోడుతూపోతే భూగర్భం మొత్తం ఖాళీ అయిపోతుంది. భూమిపై లభ్యమయ్యే మొత్తం నీటిలో 97 శాతానికి పైగా సముద్ర జలం. ఇది భూప్రాణులకు ప్రత్యక్షంగా ఉపయోగపడేది కాదు. మరో రెండు శాతానికి పైగా మంచురూపంలో వుంది. ఇక మిగిలిన ఒక శాతంగా తక్కువగా వున్న మంచినీరు మాత్రమే ప్రాణులకు పనికొచ్చేది. సకల జీవరాసులకు ప్రాణాధారమైన నీరు%ొ%గాలితో పాటు భూమిపై అత్యంత విస్తారంగా లభించే సహజ వనరు. ఇప్పుడా మంచినీటికి పెద్ద ముప్పు ఏర్పడింది. పెరుగుతున్న జనాభా, పర్యావరణ కాలుష్యంతో మంచినీటికి గడ్డుకాలం ఏర్పడింది. కార్పొరేట్ సంస్థలు ఈ పరిస్థితిని ఉపయోగించుకొని, నీటిని సరుకుగా మార్చేశాయి. ప్రాణాధారమైన నీటిని ప్రైవేట్‌పరం చేసే ప్రక్రియ 1990లలో మొదలైనా%ొ%అదిప్పుడు వేగంగా ప్రపంచమంతా పాకుతోంది. తాగునీటికి, సాగునీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడుతోంది.

గుక్కెడు నీళ్లు దొరక్క గొంతెండిపోయే పల్లెలు, దాహం తీర్చుకోడానికి డబ్బాలు, బిందెలు పట్టుకుని చెలమలు, బావుల వెంట పరుగులెత్తే జనాలు%ొ% సాగునీటి కోసం అష్టకష్టాలు పడే రైతులు%ొ% వికసిత్ భారత్‌లో నిత్యం పత్రికల్లో కనిపించే వాస్తవిక దృశ్యాలు. వేసవి ప్రారంభంలోనే రాష్ట్రంలో నీటి సంక్షోభం మొదలైంది. అనేక జిల్లాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. అవసరానికి మించిన నీటి వినియోగంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. 'రాష్ట్రంలో 2,617 గ్రామాల్లో భూగర్భ జలాలు తక్కువగా వున్నాయని, వీటిలో దాదాపు 300 గ్రామాల్లో నీటిని ప్రమాదభరితంగా తోడేస్తున్నారని' ఇటీవల కేంద్ర భూగర్భ జలవనరుల శాఖ నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. కాగా, రాష్ట్రంలోని 679 మండలాల్లో 332 మండలాలు నీటికొరతను ఎదుర్కొంటున్నాయి రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మండలాల పరిధిలోని 3,549 నివాస ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటారనీ ప్రభుత్వం తేల్చింది. అయితే, నీటి ఎద్దడి నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ ఇప్పటివరకూ పూర్తికాలేదు. 'నీటికొరత ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం. కానీ, భారత్ వంటి దేశాల్లో%ొ% లక్షలాది మందిని ప్రభావితం చేసే రోజువారీ సంక్షోభం' అంటారు మాజీ ఐరాస ప్రధాన కార్యదర్శి బాన్ కీ మూన్. నీటికి మీటర్లు పెట్టి కొలిచే పిదపకాలం దాపురించింది.

ఒకప్పుడు చెరువులు, వాగులు, వంకల్లో నీళ్లు వాడుకునేవారు. ఇప్పుడివేవీ కనిపించవు. పశువులు తాగడానికి కూడా చెరువుల్లో నీళ్లు లేవు. కొన్నిచోట్ల చెరువులే మాయమైపోయాయి. నీటిని సంరక్షించుకోకపోతే మనిషి మనుగడకే ముప్పు. ఇది ఒక్క భారత్‌కే పరిమితమైన సమస్య కాదు. 2050 నాటికి ప్రపంచంలో చాలా భాగం తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కోనుందని వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం చెబుతోంది. నీతి అయోగ్ నివేదిక ప్రకారం%ొ%2030 నాటికి 40 శాతం మంది భారతీయులకు తాగునీరు అందుబాటులో వుండదు. 'జ్ఞానం వికసించిన జలతీరాల్లో/ వాణిజ్యం పడగవిప్పింది/ మితిమీరిన వాణిజ్యదాహం/ నీటి ప్రాణాన్ని బలిగొంటున్నది' అంటారు ఎన్.గోపి 'జలగీతం'లో. నీటివ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. బడా కంపెనీలు లాభాలార్జిస్తుండగా, ప్రజలకు, పర్యావరణానికి తీవ్రనష్టం కలుగుతోంది. ప్రజలకు తాగు, సాగు నీటిని అందించాల్సిన ప్రభుత్వాలు.. అందుకవసరమైన చర్యలు తీసుకోకపోగా, భూగర్భ జలాలను తోడేస్తున్న కార్పొరేట్ కంపెనీల కొమ్ముకాస్తున్నాయి. వేసవి వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కాక%ొ% భూగర్భ జలాలను సంరక్షించడం, నీటిని పొదుపు చేయడం వంటి తక్షణావసరాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి. చెరువులు, వాగులు, వంకలు, నదులు, సముద్రాల వంటి సహజవనరులను పరిరక్షించుకోవాలి. నీటి విలాపాన్ని నివారించాలి.

## పెరిగిన గ్యాస్ ధర

అమలులోకి వస్తాయని మంత్రి వర్గం ప్రకటించింది. వినియోగదారులకు ఇది ఊహించని షాక్‌గా మారింది.

**ఉజ్వల పథకానికి కూడా పెంపుదల**

కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకానికి కూడా పెంపుదల వర్తింపజేసింది, దాంతో ఈ పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు తీసుకునే వారికి కూడా మరికొంత అదనపు భారమవుతుంది.కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలను 50 రూపాయలు పెంచి, వినియోగదారులకు మరో ఆర్థిక భారం పడేయడం జరిగింది. కొత్త రేట్లు త్వరలో అమలులోకి రానున్నాయి.

## దిమ్మ తిరుగుతున్న నిమ్మ ధర

ఏలూరు, రాపూరు, దెందులూరు, తెనాలిహెూల్‌సేల్ మార్కెట్లకు రోజూ 2 వేల క్వింటాళ్ల దాకా నిమ్మకాయలు వస్తున్నాయి.

**పెరుగుతున్న ధరలు:**

ప్రస్తుతం ఏపీలో లక్షా 20 వేల ఎకరాల్లో నిమ్మ తోటలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నుల దిగుబడి వస్తోంది. కాగా వేసవిలో దిగుబడి తగ్గినా.. 4 లక్షల టన్నుల దాకా ఉత్పత్తి వస్తుందని అంటున్నారు వ్యాపారులు. నీటి వసతి ఉన్న తోటలకు ఈ సంవత్సరం కాపు బాగానే ఉంది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో ఒక్కోటి నిమ్మకాయ సైజును బట్టి 4 నుంచి 10 రూపాయాల వరకు అమ్ముతున్నారు.ఎండాకాలం సీజన్ ప్రారంభంలోనే నిమ్మకాయల ధరలు చూసి ప్రజలు భయ పడుతున్నారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ కూరగాయల మార్కెట్‌లో కిలో నిమ్మకాయలు రూ.100లకు విక్రయించారు. అందులో ఒక్కో నిమ్మకాయ సైజ్‌ను బట్టి రూ.5 నుంచి 10 అమ్మారు. అయితే ఇప్పుడు ఒక్క నిమ్మకాయ ధర రూ. 10లపైనే పలుకుతోంది. గత మూడు రోజులుగా కిలో నిమ్మకాయలు రూ. 200లకు విక్రయిస్తున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు నిమ్మకాయ ధరలు చూసి కోనాలంటేనే భయపడుతున్నారు. అంతేకాకుండా... చిన్నపాటి కాయాలు, రసంలేని కాయలకు కూడా బాగా డిమాండ్ ఉంది. దీంతో వ్యాపారులకు బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా సాగుతోంది.

## అమరావతిలో గ్లోబల్ మెడ్‌సిటీ

ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని, ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు.8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని, దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇషఉ్యలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని, ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నారని అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. నలుగురు ఉన్న ఫ్యామిలీ 600 మిల్లీ గ్రాములు సాల్ట్, 3 కిలోల పంచదార వాడాల్సి ఉంటుందన్నారు. రోజుకు ఆరు, ఏడు సార్లు స్మాల్ మీల్ ప్రాక్టీస్ బావుంటుందన్నారు. స్వీడన్‌లో 25% తక్కువ ఉప్పు వేస్తే హర్ట్‌ఎటాక్స్ 40% తగ్గుతోందని తెలిపారు. క్యాన్సర్ విషయంలో స్కూల్ స్టేజ్‌లో 90% కవర్ చేశారన్నారు. సాల్ట్, షుగర్, ఆయిల్ కంట్రోల్ చేస్తే మంచిదన్నారు. రోజుకు అరగంట వాకింగ్ చేయాలని సూచించారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని, యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు.

పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు. హ్యాపీగా ఉండాలంటే మంచి అలవాట్లు అవసరమన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచే పిల్లలకు ఫుడ్ హ్యాబిట్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫేజ్ 2లో చిత్తూరులో 30 మండలాల్లో అమలు చేస్తామన్నారు. తరువాత స్టేట్ మొత్తం అమలు చేస్తామని తెలిపారు. హెల్త్ రికార్డులను డిజిటల్ లాకర్‌లో ఉంచుతామన్నారు. గ్లోబల్ నాలెడ్జ్ అంతా టైం టూ టైం అందుబాటులో ఉంటుందన్నారు. మానిటరింగ్, అలెర్ట్‌లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. జూన్ 15కు కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించి.. అనంతరం ఏపీ వ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కలిపి 70 చోట్ల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయన్నారు. మిగిలిన చోట్ల పీపీపీ మోడ్‌లో ఏర్పాటు చేస్తామని చంద్రబాబు చెప్పారు.

## అమరావతి అభివృద్ధికి రూ.4200 కోట్లు విడుదల

ప్రభుత్వం కీలకంగా స్పందించింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ.4200 కోట్ల నిధులను విడుదల చేయడం ద్వారా అమరావతి నిర్మాణానికి ఊహించని ఊపిరి పోసింది. ప్రపంచ బ్యాంక్ , ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ మద్దతుతో ఈ నిధులు విడుదల కావడం విశేషం. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి కార్యక్రమాలపై మరింత దృష్టి సారించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

**ఢిల్లీ పర్యటనల ఫలితం - చంద్రబాబు నాయుడు కృషి**

రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పలుమార్లు కేంద్ర మంత్రులను కలిసిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి నిధులు అవసరమని, అమరావతిని నూతన భారతదేశానికి ప్రతీకగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆయన నిరంతరంగా ప్రయత్నించారు. ముఖ్యంగా గత కొద్ది నెలలుగా కేంద్రంతో అనేక చర్చలు జరిపిన చంద్రబాబు ప్రయత్నాల ఫలితమే ఈ నిధుల విడుదల అని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**పవన్ కల్యాణ్ పాత్రపై మెచ్చుకుంటున్న నేతలు**

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా కేంద్రానికి రాష్ట్ర పరిస్థితిని వివరించడంలో ప్రధానపాత్ర పోషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి న్యూఢిల్లీ వెళ్లి కీలక మంత్రులతో సమావేశమవడం, అవసరమైన డాక్యుమెంటేషన్ సమర్పించడం వంటి అంశాల్లో ఆయన చురుకుగా వ్యవహరించారు. కూటమి ఎంపీలు కూడా ఈ విషయాన్ని హైలైట్ చేస్తూ, "పవన్ కల్యాణ్ కృషి వల్లే కేంద్రం నిధులను త్వరగా మంజూరు చేసింది" అని అభిప్రాయపడుతున్నారు. కేవలం అమరావతికే కాదు, రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టులకూ కేంద్రం మెరుగైన స్పందన ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటికే కేంద్రం రూ.10 వేల కోట్లకు పైగా మంజూరు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో విడత నిధులు విడుదల చేయడం గమనార్హం. అలాగే, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం అనుకూల వైఖరిని ప్రదర్శించింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో వ్యవహరించడంతో, కేంద్రం ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**అభివృద్ధి పునఃప్రారంభానికి ఇది ప్రారంభం**

కొన్నేళ్లుగా నిలిచిపోయిన అమరావతి అభివృద్ధి పనులు తిరిగి మొదలవ్వడం ద్వారా రాష్ట్ర ప్రజల్లో కొత్త ఆశలు మొలకెత్తుతున్నాయి. ఇప్పటికే భవన నిర్మాణాలు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మొదలైన వాటికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. నిధుల విడుదలతో ఈ పనులు త్వరగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాజధాని అభివృద్ధితో పాటు, ఇతర ప్రాంతాల్లోని మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ఊపందుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ అభివృద్ధి కృషికి రాజకీయ ప్రాధాన్యత కూడా ఎక్కువగా ఉంది. చంద్రబాబు %-% పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా ఈ పరిణామాలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. అభివృద్ధి, పారదర్శక పాలనకు అంకితంగా పని చేస్తున్న ప్రభుత్వానికి కేంద్రం సానుకూలంగా స్పందించడమే దీనికి ఉదాహరణ. ఇప్పుడు విడుదలైన రూ.4200 కోట్లతో పాటు త్వరలోనే మరిన్ని నిధులు కేంద్రం నుంచి రానున్నాయి. ఈ నిధులతో మాత్రమే కాకుండా, కేంద్ర ప్రభుత్వ పథకాల మద్దతుతో రాష్ట్ర అభివృద్ధికి విస్తృతంగా మార్గాలు తెరుచుకుంటున్నాయి. అమరావతి మాత్రమే కాదు, మొత్తం రాష్ట్రాభివృద్ధికి ఇది ఒక కొత్త దిశను సూచిస్తోంది. ప్రజలు కూడా అభివృద్ధి పాలనపై ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా..

చేయాలని నిర్ణయించుకున్నాను. అయిదేళ్లపాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించా. సొంతగా 26సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశా" అని వివరించారు. "ఎన్టీఆర్ సంజీవని పేరిట తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మొబైల్ క్లినిక్ లు ఏర్పాటుచేశా. గ్రామాల్లో పేదల పెళ్లిళ్లకు గౌరవంగా బట్టలు పెట్టడం, ఉచితంగా ట్యాంకర్లతో తాగునీరు, పిల్లలు క్రికెట్ ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం, మంగళగిరి ప్రీమియర్ లీగ్ నిర్వహించాం. మహిళలు సొంతకాళ్లతో నిలబడాలని శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేశాం. 2024లో రెండోసారి మీ ముందుకు వచ్చా. గెలిస్తే ఎంత చేస్తానో ఆలోచించాలని, 53వేల ఓట్లతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరాను. ఎన్నికలకు ముందు సర్వేలో కుప్పం కంటే వెనుకబడి ఉన్నాం. ఆ తర్వాత ప్రజల్లో స్పందన చూశాక కుప్పం కంటే ఎక్కువ వస్తుందని చంద్రబాబుగారికి చెప్పాను. ఎవరూ ఊహించని విధంగా 91వేల మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించారు. మంగళగిరిలో ఓడితే ఇబ్బంది అవుతుందని, 2స్థానాల్లో పోటీచేయమని కొందరు సన్నిహితులు చెప్పారు. 5సంవత్సరాలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసులను గెలుచుకున్నా, మంగళగిరి ప్రజల మధ్యే ఉంటానని చెప్పాను" అన్నారు.

"ఎన్నికలకు ముందు రచ్చబండ కార్యక్రమానికి వచ్చినపుడు ఎక్కడ నివసించే వారికి అక్కడే రెగ్యులరైజ్ చేయమని స్థానికులు నాకు విజ్ఞప్తిచేశారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు 3వేలమందికి పట్టాలు అందజేస్తున్నాం. రెండోవిడతలో రైల్వే, ఎండోమెంట్ భూముల్లో నివసించేవారికి ఏడాది లోగా అందజేస్తాం. జటిలమైన అటవీ భూములు, ట్యాంక్ బండ్ లపై నివసించేవారికి 3వవిడతలో 3ఏళ్లలో తప్పనిసరిగా శాశ్వత పట్టాలు అందజేస్తా. ఎపి చరిత్రలో ఎక్కడా లేనివిధంగా మంగళగిరి కోసం జిఓ తెస్తే అది అందరికీ ఉపయోగపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులరైజేషన్ కోసం 7వేలమంది దరఖాస్తుచేయగా, అందులో 4వేలమంది మంగళగిరి ప్రజలు ఉన్నారు. ఈరోజు 3వేలమందికి పట్టాలు ఇస్తున్నాం. పట్టాలు పొందిన లబ్ధిదారులు వాటిని రిజిస్టర్ చేసుకోవచ్చు, కుటుంబ అవసరాల కోసం పట్టాలు అమ్ముకునే హక్కు కూడా కల్పిస్తున్నాం. 5రోజుల్లో వెయ్యికోట్ల విలువైన భూములను ఉచితంగా అందిన్నాం. పేదల పట్టాల అంశాన్ని 2వ కేబినెట్ లో అప్రూవల్ తెచ్చాను" అని వివరించారు. "రచ్చబండలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నా. మంగళగిరి ప్రజల చిరకాల కోరిక అయిన వందపడకల ఆసుపత్రికి ఈనెల 13వతేదీన శంకుస్థాపన చేస్తాం. ఈ హాస్పటల్ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసే బాధ్యత ఎపిఎస్ఎంఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారిది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో పోలీస్ స్టేషన్లు, పార్కులు, చెరువులు, చేనేత కార్మికులకు క్లస్టర్, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మీ వద్దకు వచ్చేటప్పుడు ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్న తర్వాతే మీ ముందుకు వస్తా, అదే నా లక్ష్యం. నియోజకవర్గ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించండి. మీ ఇల్లు కొలతలు తీసుకోవడానికి వచ్చినపుడు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు ఎవరివద్దా ఒక్క కప్పు కాఫీ తాగలేదు. స్వచ్ఛందంగా మీకు సేవచేయడానికి వచ్చారు. ఒక్కరూపాయి అవినీతి లేకుండా వెయ్యికోట్ల ఆస్తి పేదలకు అందించాం, అది ఎన్ డిఎ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని మంత్రి లోకేష్ చెప్పారు.

## నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు బంద్

అధ్యక్షుడు డాక్టర్ కె.విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని, దీనివల్ల తాము దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. బకాయిల విడుదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌కు అనేకసార్లు విన్నవించామని, లిఖితపూర్వకంగానూ కోరామని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే కానీ మందులు, సర్జికల్ ఐటమ్స్ సరఫరా చేయలేమని ఆయా కంపెనీలు చేతులెత్తేస్తున్నాయని చెప్పారు. వైద్యులు, సిబ్బందికి 2 నెలలుగా జీతాలు నిలిపివేశామని చెప్పారు. దీనిపై గతనెల 7న ట్రస్ట్‌కు లేఖ రాశామని, ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని తెలిపారు. బకాయిలు విడుదల చేయాలంటూ గతేడాది జూలై నుంచి ప్రభుత్వానికి 26 సార్లు లేఖలు రాశామని డాక్టర్ కె.విజయ్‌కుమార్ అన్నారు. 2025-26 బడ్జెట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రూ.4వేల కోట్లు కేటాయించగా, బకాయిలే రూ.3,500కోట్లు ఉన్నాయన్నారు. కనీసం రూ.1,500 కోట్లు చెల్లిస్తే తప్ప సేవలు కొనసాగించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆశా కార్యదర్శి డాక్టర్ అవినాశ్ మాట్లాడుతూ బీమా విధానంలోకి మారే క్రమంలో ఆయుష్మాన్ భారత్‌తో పథకాన్ని ఇంటిగ్రేట్ చేస్తామని అంటున్నారని, ఆయుష్మాన్ భారత్‌లోని 1,500 ప్రొసీజర్లు ఎన్టీఆర్ వైద్యసేవ కంటే తక్కువ ప్యాకేజీల్లో ఉన్నాయని తెలిపారు. నెట్వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలిచిపోవడంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాకా చూశారని ఫైర్ అయ్యారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్య శ్రీ.. అనారోగ్య శ్రీగా మారిందంటూ విమర్శలు గుప్పించారు. పేరుకు రైజింగ్ స్టేట్.. కానీ వైద్య సేవలకు దిక్కులేదంటూ వ్యాఖ్యలు చేశారు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదన్నారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాక చూడటం అంటే ఆరోగ్యశ్రీపై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతోందన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా అంటూ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారిందన్నారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని అన్నారు. వైద్య సేవలను విస్తృత పరుస్తామని వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని అన్నారు. ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టినా అవి చెల్లించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని తెలుసుకోవాలన్నారు. వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కింద వైద్యం అందక ఏ ఒక్కరూ మృతిచెందినా అవి కూటమి ప్రభుత్వం చేసిన హత్యలే అవుతాయని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. పేదవారి ఆరోగ్యానికి సంజీవనిలా మారిన ఆరోగ్య శ్రీ పథకానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

## అరకు పర్యటనలో పవన్ కల్యాణ్

కాఫీ తోటలకు వెళ్లి.. అటవీ శాఖ చెక్కలతో నిర్మించిన కాలిబాట వంతెనను ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో పవన్ విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకొని ఎకో టూరిజంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

## రోడ్లకు నిధులు కోరితే 24 గంటల్లో సీఎం మంజూరు చేశారు

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

**డుంబ్రిగుడ: అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.**

"గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారు. ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నాను. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలి. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాలి. ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలి. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశాం. టెండర్లు కూడా పిలిచాం. వారం రోజుల్లో పనులు ప్రారంభమవుతాయి. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలి" అని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

# వక్ఫ్ చట్టంపై సుప్రీం విచారణ





## -కీలక వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రతిష్టాత్మకమైన వక్ఫ్ సవరణ బిల్లు-2025కి పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీనికి రాష్ట్రపతి ఆమోదం కూడా లభించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలపడంతో ఇది చట్టంగా మారింది. ఈ బిల్లుపై లోక్‌సభలో సుమారు 14 గంటల పాటు సుదీర్ఘ చర్చ నడిచింది. అనంతరం సవరణల వారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా.. బిల్లుకు అనుకూలంగా 288 మంది.. వ్యతిరేకంగా 232 మంది లోక్‌సభ సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఎట్టకేలకు బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చకముందే అనగా రాష్ట్రపతి ఆమోదం లభించక ముందే.. పలువురు వక్ఫ్ బిల్లును సవాలు చేస్తూ.. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఎదుట మెన్షనింగ్ చేశారు. ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్.. వీటిని మెన్షన్ చేశారు. అంతేకాక వీటిపై త్వరితగతిన విచారణ చేపట్టాలని కోరారు. వక్ఫ్ చట్టంపై సుప్రీకోర్టులో దాఖలైన పిటిషన్లపై సోమవారం నాడు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై అత్యవసర విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అటువంటి విషయాలను నిర్వహించడానికి దేశంలో ఒక వ్యవస్థ అమలులో ఉందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ముస్లిం పర్సనల్ లా బోర్డుతో పాటు పలు రాజకీయ పార్టీలు కూడా ఉన్నాయి. అయితే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని.. తమ ప్రభుత్వం ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బ తీయడం లేదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

# 25 ఏళ్ల తర్వాత ఆ దేశాలకు భారత రాష్ట్రపతి

**పోర్చుగల్, స్లోవేకియా దేశాల పర్యటనకు వెళ్లిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**25 సంవత్సరాల తర్వాత ఆ దేశాలకు భారత రాష్ట్రపతి ఆ దేశాల్లో పర్యటించడం ఇదే మొదటి సారన్న విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి**



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోర్చుగల్, స్లోవేకియా దేశాల పర్యటనకు వెళ్లారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణదీప్ జైస్వాల్ ఆదివారం 'ఎక్స్' వేదికగా తెలియజేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోర్చుగల్, స్లోవేకియా దేశాల అధికారిక పర్యటనకు బయలుదేరారని ఆయన తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత భారత రాష్ట్రపతి ఈ దేశాల్లో పర్యటించడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనతో రెండు దేశాలతో బహుముఖ సహకారం మరింతగా విస్తరించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 14 దేశాలకు వీసాలు ఆపేసిన సౌదీ అరేబియా..

# జాబితాలో ఇండియా, పాకిస్థాన్

**హజ్ యాత్రకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో సౌదీ కీలక నిర్ణయం**

**గత హజ్ సందర్భంగా 1,200కు పైగా మృతి - రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల తీవ్ర రద్దీ**



హజ్ యాత్రకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. 14 దేశాల పౌరులకు వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేసింది. ఉమ్రా, బిజినెస్, కుటుంబ సందర్శన తదితర కేటగిరీ వీసాలపై ఈ నిషేధం ఉంటుంది. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా హజ్ యాత్రకు వస్తున్న వారిని నిలువరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సౌదీ అధికారులు తెలిపారు. గత ఏడాది హజ్ సమయంలో రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల తొక్కిసలాట చోటుచేసుకుంది. గత ఏడాది హజ్ యాత్రలో పాల్గొన్నవారిలో 12 వందలకు పైగా యాత్రికులు వివిధ కారణాలతో మృతి చెందారు. రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల హజ్ లో తీవ్రమైన రద్దీ ఏర్పడిందని సౌదీ అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా ఉండేందుకు సౌదీ పాలకుడు ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేశారు. వీసా నిబంధనలను కూడా మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. అయితే దౌత్య, నివాస ఆవాసితులు, హజ్ యాత్ర కోసం ప్రత్యేకంగా నమోదైన యాత్రికులకు ఈ నిషేధం వర్తించదు. సౌదీ వీసాలు ఆపేసిన దేశాల జాబితాలో భారత్ తో పాటు పాకిస్థాన్ కూడా ఉండటం గమనార్హం.

**సౌదీ ప్రభుత్వం వీసాలు నిరాకరించిన దేశాలు:**


ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండొనేషియా, అల్జీరియా, జోర్డాన్, ఇరాక్, నైజీరియా, మొరాకో, సూడాన్, ట్యునీషియా, యెమెన్.

# ఏఐ తో మానవాళికి ముప్పు తప్పందంటున్న గూగుల్

**2030 నాటికి మనుషులను 'కృత్రిమ మేధ' మించిపోతుందని అంచనా**

**గూగుల్ డీప్ మైండ్ పరిశోధనా పత్రంలో వెల్లడి**

**కృత్రిమ మేధ నియంత్రణలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు**



కృత్రిమ మేధ.. రోజురోజుకూ మరింత అడ్వాన్స్ అవుతున్న ఈ సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్తులో మానవాళి మనుగడకే ప్రమాదంగా మారుతుందనే భయాందోళనలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఈ ఆందోళన తొందర్లోనే నిజం కాబోతోందని తాజా పరిశోధనలో వెల్లడైంది. గూగుల్ డీప్ మైండ్ తన పరిశోధనా పత్రంలో ఈ వివరాలు వెల్లడించింది. 2030 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరింత అభివృద్ధి చెందుతుందని, ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ)గా రూపాంతరం చెందుతుందని పేర్కొంది. ఈ వెర్షన్ మనుషులను మించిపోతుందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ పరిమితులను అధిగమిస్తుందని తెలిపింది. ఏఐకి మానవ తెలివితేటలు రావడంతో పాటు మానవులతో సమానంగా పనిచేయగల ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతుందని పేర్కొంది. ఈ పరిణామంతో మానవాళి అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు డీప్ మైండ్ సీఈవో, కో ఫౌండర్ షేన్ లెగ్ మాట్లాడుతూ.. మానవాళికి ఏజీఐ తీవ్ర హాని తలపెట్టే ప్రమాదం ఉందని తాము అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అయితే, ఈ ముప్పు ఎలాంటిది, మానవాళి మనుగడకు ముప్పు ఎలా వస్తుందనే వివరాలను ఆయన వెల్లడించలేదు. తమ పరిశోధన ఏఐని నియంత్రణలో ఉంచడంపైనే కేంద్రీకరించామని, దానివల్ల ఎదురయ్యే ముప్పును తప్పించే ప్రయత్నాలపై లోతుగా అధ్యయనం చేశామని వివరించారు. ఏఐని దుర్వినియోగం చేస్తూ ఇతరులకు హాని కలిగించేందుకు ఉపయోగించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డీప్ మైండ్ పరిశోధనా పత్రంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. మిస్ యూజ్, మిస్ అలైన్ మెంట్, మిస్టేక్స్, స్ట్రక్చరల్ రిస్క్ వంటి అంశాలతో ఏజీఐతో నష్టాలు కలిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ నష్టాలను తప్పించేందుకు డెవలపర్లు భద్రతా ప్రోటోకాల్ ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపింది. మనుషులకు ముప్పు కలిగించే పనులకు సంబంధించి ఏజీఐ సామర్థ్యాన్ని పరిమితం చేయాలని పేర్కొంది.



## బ్లడ్ బాత్... ట్రంప్ దెబ్బకు

# మార్కెట్లు కుదేలు..

**2,500 పాయింట్లకు పైగా కుప్పకూలిన సెన్సెక్స్**

**ప్రపంచ మార్కెట్లపై ట్రంప్ టారిఫ్ ల ఎఫెక్స్**

**ప్రపంచ వ్యాప్తంగా కుప్పకూలుతున్న స్టాక్ మార్కెట్లు**


**22 వేలకు పడిపోయిన నిఫ్టీ**



చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మార్కెట్లు పతనమవుతున్నాయి. ట్రంప్ ప్రారంభించిన టారిఫ్ వార్ గ్లోబల్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అమెరికా, చైనా, జపాన్, యూరోపియన్ యూనియన్, ఇండియాతో పాటు ప్రపంచంలోని అన్ని మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. ఈరోజు దేశీయ స్టాక్ మార్కెట్ల ఎర్లీ ట్రేడింగ్స్ లో బ్లడ్ బాత్ కనిపిస్తోంది. సెన్సెక్స్ ఏకంగా 2,500 పాయింట్లకు పైగా పతనమయింది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయింది. సెన్సెక్స్, నిఫ్టీ 10 నెలల తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ప్రస్తుతం సెన్సెక్స్ 2,518 పాయింట్లు కోల్పోయి 72,845 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 22,076 పాయింట్లకు పడిపోయింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడున్నర శాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ లో అన్ని సూచీలు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. టాటా స్టీల్ 9 శాతం, టాటా మోటార్స్ 8.61 శాతం, హెచ్సీఎల్ టెక్నాలజీస్ 6.29 శాతం, టెక్ మహీంద్రా 5.87 శాతం, ఎల్ అండ్ టీ 5.56 శాతం నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఐటీ సూచీ 5.39 శాతం, రియాల్టీ 4.34 శాతం, టెక్ 4.23 శాతం పతనమయ్యాయి.

# ఆఫీసులో నిద్రపోతున్నారా...

రాత్రి ఆలస్యంగా తినడం వల్ల కూడా పగటిపూట నిద్ర వస్తుంది. ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థకు సమస్యలు వస్తాయి. పగటిపూట నిద్ర రాకుండా ఉండటానికి రాత్రి బాగా నిద్రపోవాలి. మనం ప్రశాంతంగా నిద్రపోవాలంటే మన చుట్టూ ఉన్న వాతావరణం బాగుండాలి. మనలో చాలా మంది భోజనం చేసిన తర్వాత పని సమయంలో నిద్రపోతాము. ఫలితంగా శరీరం సరిగ్గా పనిచేయలేదు. దీనివల్ల వారు ఏ పనిపైనా దృష్టి పెట్టడం కష్టమవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల కూడా పగటిపూట నిద్ర వస్తుంది. ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థకు సమస్యలు వస్తాయి. ముఖ్యంగా తిన్న 3 నుండి 4 గంటల తర్వాత నిద్రపోవాలి. రాత్రి భోజనం వీలైనంత త్వరగా తినాలి. అర్ధరాత్రి ఏ ఆహారం తినకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఈ రోజుల్లో చాలా మంది ఫోన్లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎక్కువ సమయం గడుపుతున్నారు. రాత్రిపూట తక్కువ వెలుతురులో ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. భోజన సమయానికి ముందు ఎలక్ట్రానిక్ పరికరాల వాడకాన్ని వీలైనంత వరకు పరిమితం చేయడం ఉత్తమమని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.



పగటిపూట నిద్ర రాకుండా ఉండటానికి రాత్రి బాగా నిద్రపోవాలి. మనం ప్రశాంతంగా నిద్రపోవాలంటే మన చుట్టూ ఉన్న వాతావరణం బాగుండాలి. బెడ్ రూమ్ లో వెలుతురు లేకుండా చూసుకోండి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

మద్యం సేవించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు అంటున్నారు. నిద్రలేమి శరీర ఆరోగ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. నిపుణులు మద్యం సేవించకూడదని సలహా ఇస్తున్నారు.

చాలా అధ్యయనాలు కెఫీన్ నిద్రకు భంగం కలిగిస్తుందని చూపిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత కాఫీ లేదా టీ తాగకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు. రాత్రి పడుకునే ముందు పుస్తకం చదవడం అలవాటు చేసుకోండి.

పడుకునే ముందు పసుపు కలిపిన పాలు తాగాలి. దీనివల్ల హాయిగా నిద్రపోతుంది. రాత్రిపూట 6 నుండి 8 గంటలు నిద్రపోవాలి. దీనివల్ల చికాకు, అలసట లేదా నీరసం కలగవని నిపుణులు అంటున్నారు.

**గమనిక:** ఈ కథనం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే ఇచ్చినది. దీనిని ధృవీకరించడం లేదు. ఆరోగ్య సమస్యల నివారణకు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

మంగళవారం 08 ఏప్రిల్ 2025



## వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే.

**ఆత్రేయపురం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమల, ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయి. స్వామివారి కళ్యాణ ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు పరిశీలించారు. ఆర్డీఓ శ్రీకర్, డీఎస్పీ మురళీ మోహన్ లతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆలయ అధికారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కాయల జగన్నాధం, ఏపుగంటి రాంబాబు, ఏపుగంటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షాలపై రైతులను అప్రమత్తం చేయండి:

### ఎంపిడిఓ కృష్ణమోహన్...



**అల్లవరం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లవరం ఎంపిడిఓ కార్యాలయం నందు సోమవారం పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ సూచనలు మేరకు రేపటినుండి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి రైతులకు సచివాలయం సిబ్బంది ద్వారా , వాట్సప్ గ్రూప్ ల ద్వారా పంట కోత వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసుకోవాలని అవగాహన కల్పించాలని, ఇప్పటికే హార్వెస్టింగ్ అయిన చోట ధాన్యంను సురక్షిత ప్రాంతాల్లో భద్రపరిచేలా అప్రమత్తం చేయాలన్నారు.వర్క్ ఫ్రం హెూం, నాన్ రెసిడెంట్ ఆంధ్రా, డెత్ కన్ఫర్మేషన్, చైల్డ్ ఆధార్ నమోదు, బర్త్ సర్టిఫికెట్ వెరిఫికేషన్, హౌస్ హెూల్డ్ ఇమేజ్ సర్వే ల ప్రగతి సచివాలయం వారీగా సమీక్ష జరిపి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఎస్ రాజ మోహన్, సింగంపల్లి దుర్గా శీను, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు చేసిన సేవలు ద్వారా ఉద్యోగికి గుర్తింపునిస్తాయి

### ఎంపిడిఓ కృష్ణమోహన్




**అల్లవరం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లవరం మండలంలో తాడికోన, గోడితిప్ప గ్రేడ్ 5 కార్య దర్శులుగా విధులు నిర్వహిస్తున్న వీరబాబు, రవి రాజు లు గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి పొంది సోమవారం రిలీవ్ అయిన సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిద్దరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఉద్యోగి విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలు గుర్తింపు తెస్తాయన్నారు. వేరే జిల్లా కు వెళ్తున్న వీరు అక్కడ బాగా పనిచేసి ప్రజల, అధికారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ బి లక్ష్మ ణ రావు, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, ప్రసాద్, సత్యనారాయణ, సాయి బాబు, కనకమ్మ, మల్లాయమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

### - పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కొత్తపేట మండలం పలివెల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి ట్రూత్ హెల్పింగ్ ఫౌండేషన్ కువైట్ ఎన్ఆర్ఐ గ్రూప్ ఆర్థిక సాయం



**అల్లవరం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లవరం.మండలంలోని గుండెపూడి పోతులవారి పేటకు చెందిన నీతిపూడి సురేష్ కు రెండు కిడ్నీలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ట్రూత్ హెల్పింగ్ ఫౌండేషన్ కువైట్ ఎన్నారై గ్రూప్ సభ్యులు మోక రాజు , కారుపల్లి సత్యనారాయణ, కలగట శ్రీధర్, నేలపూడి హానుక్, జాలెం కిరణ్,నేల రాంబాబు, గెడ్డం దుర్గప్రసాద్, భీమారావు,బుడితి గాబ్రియేల్ కిడ్నీ బాధితుడు సురేష్ వైద్యానికి ఆర్థిక సాయం దేవగుప్తం సర్పంచ్ సాధనాల వెంకటరావు,సాధనాల శ్రీను చేతుల మీదుగా రూ.26 వేలు సహాయం అందజేశారు. ట్రూత్ హెల్పింగ్ ఫౌండేషన్ కువైట్ ఎన్నారై గ్రూపు సభ్యులందరికీ బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధనాల శ్రీను,ఎంపీటీసీ మాకే కృష్ణమూర్తి, ఈతకోట సతీష్, రొక్కల రాంబాబు, బాబ్జీ,కలగట మహేష్,ఈతకోట రాజు వడ్డీ సత్యనారాయణ, ముత్తా బత్తుల దైవ సంకల్పన రావు, కలగట రాంబాబు, పోతుల సత్యనారాయణ, పోతుల రఘు,పినిపే ప్రకాష్, బడుగు రాంబాబు, మధు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## మండల జనసేన పార్టీలో భగ్గుమన్న వర్గ విభేదాలు

**జన సైనికుడి పై దాడి చేసిన మండల పార్టీ అధ్యక్షుడు ?**

**మండల పార్టీ అధ్యక్షుడి కారు అద్దాలు ధ్వంసంచేసిన వైరి వర్గం.**

**ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు.**

**ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డ ఒక వర్గం నాయకులు.**



**అయినవిల్లి, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మండలంలో జనసేన పార్టీ నాయకుల మధ్య గల వర్గ విభేదాలు పరస్పర దాడులకు దారితీసాయి. ఒక వర్గ నాయకుడిపై మరో వర్గం తీవ్రంగా దాడి చేయడంతో అమలాపురం లో గల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మరో వర్గం మండల పార్టీ అధ్యక్షుడి కారు అద్దాలను పగలగొట్టారు. ఇరువర్గాలకు చెందిన కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు మాత్రం నిందితులకోసం గాలిస్తున్నట్లు చెబుతున్నారు. బాధితులు , పోలీసులు, స్థానికుల కధనం ప్రకారం పి గన్నవరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎ.ఎమ్.సి చైర్మన్ అయినవిల్లి దేవస్థానం చైర్మన్ పదవులను భర్తీ చేసే విషయమై దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వీరవల్లి పాలెం ఎంపిటిసి ,వైస్ ఎంపిపి అడపా నాగభూషణం మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి రాజేష్ ల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ ఈ వివాదానికి మూల కారణంగా చెబుతున్నారు . ఈ సందర్భంగా తోలేటి ఉమామహేశ్వరరావు , రాజేష్ ల మధ్య ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సమక్షంలో బాహాబాహీకి దిగినట్లు చెబుతున్నారు.ఈ విషయమై మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్ ఆదివారం రాత్రి మరో 5గురు అనుచరులతో తోలేటి ఉమ ఇంట్లోకి గోడ దూకి చొరబడినట్లు చెబుతున్నారు. వెళ్ళీ వెళ్ళగానే విచక్షణారహితంగా తమ వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్లతో ఉమ తలపై దాడి చేయటంపై అతని తలపై నా బలమైన రక్తపు గాయాలయ్యాయి.అంతేకాక తన భార్య పట్ల అసభ్యంగా ప్రవర్తించి చేతిని విరగ్గొట్టి ఉరివేసి చంపేందుకు ప్రయత్నించినట్లు తెలిపాడు.తల్లి మణి జ్యోతి కుమారుడు సాయి కృష్ణ కార్తీక్ ను కూడా కొట్టి గాయపరిచినట్లు చెబుతున్నా రు. ఉమ గృహ సముదాయం రక్తపు మరకలతో నిండింది.బాధితులను వారి బంధువులు అమలాపురం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు చికిత్స పొందుతున్నారు.దాడికి ప్రతిదాడిగా ఉమా వర్గీయులు మెట్ల కాలనీ లోని రాజేష్ కారు అద్దాలనుధ్వంసం చేసినట్లు తెలిపారు. అమలాపురంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పరామర్శించారు. బాధ్యులపై పార్టీకి నివేదిక అందచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఒక వర్గం వారు ఎమ్మెల్యే గిడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.పి. గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.భీమరాజు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. దాడికి పాల్పడిన వారందరినీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను నిర్ధారిస్తున్నా మని తెలిపారు.



## ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం నావంతు కృషి చేస్తా.

### వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలి.

### -ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**రావులపాలెం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నిరుద్యోగుల కోసం నియోజకవర్గంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం సూర్య ఘర్, ఎంయుఎఫ్టీ బిజ్లీ యోజన పథకం, యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధి, ఉద్యోగ అవకాశాల శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 60 మంది నమోదు చేసుకున్నారని నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరాలయానికి విరాళాలు

**అయినవిల్లి, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




విఘ్నేశ్వరాలయానికి పలువురు భక్తులు సోమవారం విరాళాలు అందజేసినట్లు ఆలయ ఈఓ ఎమ్ సత్యనారాయణ రాజు తెలిపారు .తెనాలి గ్రామానికి చెందిన కాకుమాను శ్రీకాంత్ కుటుంబ సభ్యులు విఘ్నేశ్వర స్వామిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ కు విరాళంగా రూ.10,116/- లు. నేదునూరు గ్రామం ముదునూరి జగన్నాథరాజు కుటుంబం రూ.10,000/- లు అందజేశారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి చిత్రపటం అందజేసినారు.

## పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక సహాయం....

**అల్లవరం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



న్యాపతి సుబ్బారావు పంతులు జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, కొమరగిరిపట్నం నందు చదువుకున్న పూర్వ విద్యార్థి, ప్రముఖ పాత్రికేయులు, పెద్దలు నడింపల్లి సీతారామరాజు పాఠశాల మౌలిక వసతుల కల్పనలో భాగంగా పాఠశాల గ్రంథాలయమును దత్తత తీసుకుని అభివృద్ధి చేయుటకు దాదాపు రూ. 2 లక్షల రూపాయలు ఖర్చుతో అత్యాధునిక గ్రంథాలయాన్ని తయారు చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎస్ వి రమణకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. సీతారామరాజు పాఠశాల పై ఉన్న అభిమానాన్ని వారి దాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలుపుతూ ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీతారామరాజును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ సుంకర వాసు, మరియు పాఠశాల సిబ్బంది ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.





## వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవాలకు సర్వం సిద్ధం

### అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పట్లు.

**ఆత్రేయపురం, ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమలగా, ఏడువారాల వెంకన్నగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి తీర్థ కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి వారంరోజులు పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సోమవారం అంకురార్పణతో ప్రారంభమయ్యి, మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు స్వామివారి రథోత్సవం, సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి దివ్యకళ్యాణ మహోత్సవం జరగనున్నాయని ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. స్వామివారు వెలిసిన వైనం. స్వామివారు గౌతమీ గోదావరిలో ఒక వృద్ధుడికి కనిపించి నేను గోదావరి తీరాన కృష్ణ గరుడ పక్షి వాలిన చోట లభ్యమవుతానని చెప్పి అదృష్టమయ్యారు. వెంటనే గ్రామస్తులతో కలిసి మేళతాళాలతో స్వామి వారిని తీసుకొచ్చి ప్రతిష్టించారు. అప్పటి నుండి ఆలయం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎర్రచందనం కొయ్యలో వెలసి భక్తులకు అభయ ప్రదానం చేస్తున్నారు.

**దేశభక్తి...**

1931వ సంవత్సరంలో కళ్యాణ తీర్థ మహోత్సవాలు సందర్భంగా నిర్వహిస్తున్న రథోత్సవంలో భక్తులు రథంపై దేశ నాయకుల ఫోటోలను ఉంచారు. ఆ సమయంలో ఇష్టం లేని బ్రిటిష్ పాలకుడు ముస్తఫాఅలీఖా భక్తులచర్యను ప్రతికటించారు. రథంపై దేశనాయకుల పటాలు ఉంచవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీనిపై భక్తులు రెచ్చిపోయి మళ్లీ చిత్రపటాలు ఉంచారు. ఇది గిట్టని బ్రిటీష్ పాలకుడు ముస్తఫా అలీ ఖాన్ విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ముగ్గురు దేశభక్తులు అక్కడికక్కడే నేలకొరిగారు అప్పటి మహోత్తర పోరాట సంఘటన గుర్తుగా ఆలయం ఎదురుగా ఒక స్థూపాన్ని ఏర్పాటు చేశారు. ఈ స్థూపం వద్ద భక్తులు నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఏర్పాట్లు... కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శ్రీనివాస ప్రాంగణంలోని కళ్యాణ మండపాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. లక్షమంది పైబడి కళ్యాణాన్ని తిలకించే విధంగా ఏర్పాటు చేశారు. అలాగే స్క్రీన్ తెరలు కూడా ఏర్పాటు చేశారు. కళ్యాణం జరుగుతుండగా వందలాది కిలోలు కర్పూరం వెలిగించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ముందు జాగ్రత్తగా అక్కడ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పలుచోట్ల వాహనాల నుంచే ప్రదేశాలను సిద్ధం చేశారు. ఏప్రిల్ 13 వ తారీఖు వరకు ప్రత్యేక పూజలు, పలు వాహనాలపై గ్రామోత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని ఉత్సవాల ప్రత్యేక అధికారి కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ తెలిపారు.



# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు రీఓపెన్ కాకుండా వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.
స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, కలిసి కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి అర్హులైన వారి అర్జీలను నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలన్నారు. . పరిష్కారానికి వీలుగాని అర్జీలను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు
అందిన అర్జీలలో కొన్ని. నూజివీడు మండలం హనుమంతనిగూడెం గ్రామానికి చెందిన మంతెన వీరాస్వామి తనకు రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరగా, దరఖాస్తు పరిశీలించి పరిష్కరించాలని వ్యవసాయశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు కు చెందిన గోళ్ల వాసు తన దరఖాస్తులో నూజివీడు సుంకొల్లు బైపాస్ రోడ్డు నిమిత్తం తన భూమిని సేకరించారని పరిహారం ఇంకా అందించలేదని కోరారు. దరఖాస్తులకు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని రహదారుల భవనాలు శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు మండలం వెంకటాయపాలెం చెందిన అనమాల గోవిందరావు తనకు తండ్రి ఆస్తిలో తన వాటాగా వచ్చిన భూమిలో మామిడి చెట్లు వేసుకున్నానని సదరు పంటకు నీరు అందకుండా తన సోదరులు అడ్డుకుంటున్నారని తన సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. విచారణ చేసి తకు చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దార్ను కలెక్టర్ ఆదేశించారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు చెందిన రాపార్ల బాలకృష్ణ తన దరఖాస్తులో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు లో తమ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు పరిహారం అందించన కారణంగా కాలువ తవ్వకం పనులకు అంగీకరించడం లేదని, వారికి పరిహారం అందించి సాగునీటి సమస్య లేకుండా చేయాలని కోరగా దరఖాస్తుల పరిశీలించి వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాల్సింది ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముక్కొళ్ళపాడు కు చెందిన జగ్గవరపు వెంకటరెడ్డి తన భూమిని ఫ్రీ హోల్డ్ భూమిగా గుర్తించి అడంగల్ లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం అందించాలని కోరగా, సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవలసిందిగా తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.



నూజివీడు మండలం హనుమంతుని గూడెం కి చెందిన కూరపాటి జమలయ్య తమ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు.
కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డిపిఓ కె. అనురాధ, డిసిఓ ఏ. శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, పౌరసరఫరాల సంస్థ జిల్లాల మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్సీ త్రినాథ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పనితీరు మార్చుకోకుంటే వేటు తప్పదు.

## ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హెచ్చరిక.

ఏలూరు,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మెరుగైన పారిశుద్ధ్య పరిస్థితులే ఆరోగ్యకర వాతావరణానికి సూచికలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులో పలు సచివాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాక్షేమమే తనకు ముఖ్యమన్న ఆయన పనితీరు మెరుగుపర్చుకోకుంటే వేటు తప్పదంటూ వారిని సుతిమెత్తగా హెచ్చరించారు. ఏలూరులోని 1, 2 సర్కిళ్ళ పరిధిలోని పలు సచివాలయాలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల్లో పనిచేస్తోన్న సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని, ఒకరికి బదులు మరొకరు విధులు నిర్వహిస్తున్నారని, చాలా మంది ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవులు పెడుతున్నారన్న విమర్శలు రావడంతో ఎమ్మెల్యే ఆకస్మికంగా సచివాలయాల తనిఖీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలు సచివాలయాల్లో సిబ్బంది పనితీరు అధ్వాన్నంగా ఉండడంతో పాటూ సమయ పాలన లేకుండా విధులు నిర్వర్తించడం, బినామి పేర్లతో ఉద్యోగాలు చేయడం, చాలా మంది సిబ్బంది ఎక్కువగా సెలవులు పెడుతున్నట్లు ఎమ్మెల్యే గుర్తించారు. దీంతో ఆయన అక్కడ ఉన్న సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధమైన పనితీరు సరైంది కాదని, ఎంతో నమ్మకంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తే విధులను సక్రమంగా నిర్వర్తించకపోవడం క్షమార్హం కాదని స్పష్టం చేశారు. ఎవరెవరు ఎలా పనిచేస్తున్నారంటూ సెక్రెటరీలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితుల్లో మార్పురాకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయంటూ ఆయన సుతిమెత్తగా హెచ్చరించారు. అనంతరం ఆయా డివిజన్లలో పనిచేస్తోన్న శానిటరీ సెక్రటరీలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నగరంలో పారిశుద్ధ్య పరిస్థితుల్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టిసారించామన్నారు. దీనిలో భాగంగానే అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖరాసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అపారిశుద్ధ్య పరిస్థితులు ఎక్కడైనా కనిపిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయంటూ హెచ్చరించారు. అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకుని శానిటేషన్ సిబ్బంది తెల్లవారుజామునే విధులకు హాజరై త్వరితగతిన పారిశుద్ధ్య పనులను పూర్తిచేస్తే ఎండబారిన పడకుండా రక్షించుకోవచ్చునని ఆయన సూచించారు. ఇకపై తాను క్రమం తప్పకుండా సచివాలయాలను తనిఖీ చేస్తానని, సిబ్బంది పనితీరులో మార్పు కానరాకపోతే కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడనని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కమిషనర్ ఎ. భానుప్రతాప్, అదనపు కమిషనర్ చంద్రయ్య, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ జున్నురి నరసింహారావు, నాయకులు అమరావతి అశోక్, త్రిపర్ణ రాజేష్, బొద్దాని శ్రీనివాస్, రాజా మురళీ పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

## ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



ఏలూరు,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని జిల్లా కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లో సోమవారం రక్తదాన శిబిరాన్ని జ్యోతి వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ వారి పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాలలో రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు వందలాది మంది యువకులు రావడం అభినందనీయమన్నారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చన్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చన్నారు. జిల్లా సహకార అధికారి ఏ . శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ సహకార సంవత్సరం"గా ప్రకటించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డా. ప్రసాదరావు, డిసిఎంఎస్ బిఎం వి. ఎస్. కృష్ణమోహన్, సిబ్బంది సుధాకరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## కనకాంబరాలతో బాల త్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ

భీమవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వసంత నవరాత్రుల ఆఖరిరోజు భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారిని కనకాంబరాలతో అలంకరణ చేశారు. సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నౌడు రాము, మంగ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కనకాంబరాలు మల్లెపూలతో అమ్మవారికి పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, బాలాత్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు



### విద్యార్థులు మొబైల్ ఫోన్స్‌కు

# దూరంగా ఉండాలి

వందర్ కిడ్స్ స్కూల్ వార్షికోత్సవంలో ఆదిత్య కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రావు

భీమవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని, సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలని భీమవరం ఆదిత్య కళాశాల డైరెక్టర్ ఎం శ్రీనివాస రావు అన్నారు. భీమవరం మెంటేవారి తోటలో వండర్ కిడ్స్ స్కూల్ 31వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సెల్ ఫోన్స్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల మతిమరుపు పెరుగుతుందని, నేటి విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. ఉమెన్ అండ్ చైల్డ్ వేల్ఫేర్ డెవలప్ మెంట్ ఆఫసర్ లక్ష్మికాంతం, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. స్కూల్ చైర్మన్ అల్లు రామకృష్ణ, వనజాక్షి, మేనేజింగ్ డైరెక్టర్ అల్లు వంశీ కృష్ణ మాట్లాడుతూ మొదట 24 మంది విద్యార్థులతో ప్రారంభించిన వండర్ కిడ్స్ నేడు దినదినాభివృద్ధి సాధించిందని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలు విభాగాల్లోని విజేతలకు

### నిర్లక్ష్యానికి గురైన గ్రామాల

# అభివృద్ధికి నేడు అడుగులు

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన .. ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి

భీమవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)





రాష్ట్రంలో గత ఐదేళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి నేడు అడుగులు పడ్డాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సోమవారం భీమవరం మండలం యనమదుర్రు, దిరుసుమర్రు, దెయ్యలతిప్ప గ్రామాల్లో పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. యనమదుర్రు గ్రామంలో రూ 9 లక్షలు, దిరుసుమర్రు గ్రామంలో రూ కోటి 20 లక్షలు, దెయ్యలతిప్ప గ్రామంలో రూ 25 లక్షల నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించారు. అన్ని గ్రామాల్లోని సీసీ రోడ్లనే వేయిస్తామని, బీటీ రోడ్లు వద్దని కూడా ఇటీవలే అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలతో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు అని, సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని అన్నారు. వచ్చేనెలలో తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తున్నామని, పింఛన్లు రూ 4 వేలు చేసి ఒకటో తేదీన అందజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, టిడిపి, జనసేన మండల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ సర్పంచ్ లు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### పిజిఆర్ఎస్ అర్జీలకు నిర్ణీత గడువులోపుగా

# నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలి.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



పిజిఆర్ఎస్ అర్జీలకు నిర్ణీత గడువులోపుగా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరము నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని అర్జీదార్లవద్ద నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులు స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో సమావేశమై మాట్లాడుతూ నిర్ణీత గడువులోపుగా ఫిర్యాదులను పరిష్కరించని అధికారులపై చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, అధికారులు అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాల్సిందేనని గట్టిగా చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో కొందరు అధికారులు నిర్లిప్తంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సమస్యను పరిష్కరించడం అంటే మీ పైన కూడా పని భారాన్ని తగ్గించుకున్నట్లేనని, సరైన పరిష్కారం చూపకపోతే రెట్టింపు పని భారం పెరుగుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అవసరమైతే అధికారులే స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవా అవాస్తవాలను బేరీజు వేసుకుని చక్కని పరిష్కారాన్ని చూపించాలని, పరిష్కారం కానీ సమస్యలు ఉంటే అర్జీదారానికి ఏ కారణం చేత సమస్యను పరిష్కారం చేయలేకపోతున్నామో అర్థమయ్యేలా వివరించి సమాధానపరచాలన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ మెంబర్ షిప్ లను సాధ్యమైనంత ఎక్కువగా చేయడానికి జిల్లా, మండల స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో మెంబర్షిప్ చేరికల సంఖ్య చాలా తక్కువగా ఉందని, కొన్ని మండలాల్లో ప్రారంభమే కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు, తహాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, ఈ నిధులు ద్వారానే ఎన్నో కార్యక్రమాలను రెడ్ క్రాస్ సంస్థ నిర్వహిస్తుందని గుర్తించుకోవాలన్నారు. కొన్ని జిల్లా కార్యాలయాలు కూడా మెంబర్షిప్ ల నమోదులో చాలా తక్కువుగా ఉన్నారన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ కి అవసరమైన రక్తాన్ని సేకరించేందుకు ప్రతి కార్యాలయంలోని ఉద్యోగస్తుల ద్వారా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించాలని షెడ్యూల్ రూపొందించి అందజేయడం జరిగిందని, నిర్ణీత గడుపు ప్రకారం రక్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ రక్తం బదులుగా రక్తం తీసుకోకుండానే అవసరమైన వారికి రక్తాన్ని నేరుగా అందజేస్తుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. చాలామందికి సరైన సమయంలో రక్తం దొరక్క చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా 279 అర్జీలను స్వీకరించడం జరిగినది. వాటిలో కొన్ని ఎలా ఉన్నాయి... ఏ నరసాపురం మండలం ఎర్రంశెట్టి వారి పాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచి కూనపురెడ్డి వీర వెంకట విజయ రంగారావు అర్జీని అందజేస్తూ తనకు 2.20 సెంట్లు భూమి ఉందని, నా ల్యాండ్ కన్వర్షన్ ఆన్లైన్ కొరకు పలుసార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, అతని భూమిని అడంగల్ లో నమోదుకు కోరడమైనది. ఏ భీమవరం మండలం కొత్త పూసలమర్రుకు చెందిన కొల్లాటి ధర్మరాజు అర్జీని సమర్పిస్తూ, గ్రామపంచాయతీకి 05 ఎకరాల చెరువు ఉందని, బొడ్డు బాలకృష్ణ పంచాయితీ చెరువును వేలంపాటలో పాడుకుని చేపలు పట్టుకుని పాట సొమ్మును గ్రామపంచాయతీకి జమ చేయలేదని, సొమ్ము పంచాయితీకి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ భీమవరం మండలం యనమదుర్రుకు చెందిన నౌతల రమాదేవి తన ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్పు కోసం పలు పర్యాయాలు అధికారులు చుట్టూ తిరుగుతున్న చర్యలు తీసుకోలేదని, నా స్కూల్ సర్టిఫికెట్ ఆధారంగా నా ఆధార్ కార్డులో పుట్టిన తేదీని మార్చవలసిందిగా అర్జీ సమర్పించారు. ఏ పాలకోడేరు మండలం విస్సా కోడేరు గ్రామానికి చెందిన కండవల్లి మేరీ తనుకు ఇంటి స్థలం మంజూరు చేశారని ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకున్నానని కానీ ఇంటికి వెళ్లే మార్గం లేదని, కావున ఇంటికి దారి చూపించాలని కోరారు. ఏ గణపవరం మండలం దాసుళ్ల కుమాధవల్లి గ్రామానికి చెందిన కంకిపాటి చిన్నబాబు అర్జీని సమర్పిస్తూ, నా తల్లి పేరును 27 సెంట్లు వ్యవసాయం ఉందని, 2023 సంవత్సరములో నా తల్లి నా పేరున రాశారని, వెబ్లాండ్ నందు కనిపిస్తున్న పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయడంలేదని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పి.డి డా.కె.సి.హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితర్లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక



# రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

రాయచోటి,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



౦అన్నమయ్య జిల్లాలో సోమవారం నాడు రోడ్డు ప్రమాదం జరిగింది. రాయచోటి– చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం ఎర్రగుంట్ల వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జాతీయ రహదారుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తులకు సమాధానం ఇచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.**



ఏలూరు,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 216–ఏ, 16 జాతీయ రహదారుల్లో నెలకున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఏలూరు జిల్లా భీమడోలు, కురెళ్లగూడెం, పూళ్ళ, కైకరం, చేబ్రోలు, నారాయణపురం గ్రామాల సమీపంలో గుర్తించిన ఏడు బ్లైండ్ స్పాట్‌ల వద్ద ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్‌లు లేదా సబ్‌వేలు నిర్మించాలని, సీతంపేట వద్ద ఫ్లై ఓవర్, బాక్స్ కల్వర్టు, ఉంగుటూరు గ్రామంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి విధులు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మార్చి 11న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలతో కూడిన వినతి పత్రాలను కేంద్రమంత్రికి అందజేశారు. ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బదులిచ్చారు. వినతి పత్రంలో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.



# ఆరోగ్యకరమైన సమాజం కోసం కృషిచేద్దాం

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన జేసి

రాజమహేంద్రవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

: ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా బాధ్యతను నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పోస్టర్‌ను జేసి అవిష్కరించారు. ఈ సందర్భం జేసి చిన్న రాముడు మాట్లాడుతూ ఆరోగ్య కరమైన ప్రారంభం, ఆశా జనక భవిష్యత్తులు అనే నినాదంతో ప్రపంచంలో ఆరోగ్య దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించాలని, ప్రజలందరూ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందించే అన్ని సేవలతో పాటు, ఎప్పటి కప్పుడు వైద్య ఆరోగ్య శాఖ వారు ఇచ్చే ఆరోగ్య సలహాలు పాటించాలన్నారు. ముఖ్యంగా తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి సారించడం, వారికి అవసరమైన వైద్య సేవలు అందించడం తద్వారా మాతృ మరణాలు, శిశుమరణాలు మరణాలు తగ్గించడనికి కృషి చేయడం జరుగుతుందని తెలియ జేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యు అధికారి టి సీతారామమూర్తి , ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖా దికారి డా. యన్ వసుందర, డి సి హెచ్ ఎస్ డా. ఎన్‌పి పద్మ శ్రీ రాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి, సిపిఓఎల్ అప్పల కొండ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కెఎన్ జ్యోతి, జిల్లా అప్తమాలజిసు సుదీర్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం రాజవోలు రోడ్డులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యన్ వసుందర ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఇన్చార్జి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. మౌనిక. డా.నిషాంత్, డిపిహెచ్‌యన్ఓ వసంత లక్ష్మి , వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది, ఏయన్ఏంలు, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 8న 'సోము' అభినందన సభ



రాజమహేంద్రవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ నుంచి రెండోసారి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడుగా ఎన్నికైన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, బిజెపి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మంగళవారం ఉదయం 11.30 మంజీరా ఫంక్షన్ హాల్ అభినందన సభ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులు పాల్గొంటారు అని జిల్లా బిజెపి అధ్యక్షులు ఫిక్కి నాగేంద్ర తెలియజేశారు. ఉదయం 9 గంటలకు కోటిపల్లి బస్టాండ్ నుండి హెూటల్ మంజీరా వరకు భారీ ర్యాలీగా సోమ వీర్రాజు, కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మలను సభా ప్రాంగణానికి చేరుకుంటారు అని తెలిపారు.

## మై స్కూల్ ఇటలీను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



దేశ విదేశాల్లో 30 బ్రాంచ్ లతో ఉన్న మై స్కూల్ ఇటలీ మన భీమవరం పట్టణంలో ప్రారంభించుకోవడం గొప్ప విశేషమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరంలోని రాయలం – బలుసుమూడి రోడ్డులో నూతన మై స్కూల్ ఇటలీ ను సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ప్రతి విద్యార్థి చదువుకోవాలని అన్నారు. ఇటువంటి కార్పోరేట్ సంస్థలు మరెన్నో రావాలని అన్నారు. సిఈవో ఎంఎన్ఆర్ గుప్తా, ప్రిన్సిపాల్ పుష్పవల్లి మాట్లాడుతూ ఈ స్కూల్ ఎడ్ కోటర్ ఇటలీ అని, మొత్తం ఇప్పటి వరకు దేశ విదేశాల్లో 30 బ్రాంచ్ లున్నాయని, భీమవరంలో మొదటి బ్రాంచ్ అని అన్నారు. కార్యక్రమంలో బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, కత్తుల నిలేంద్ర, వీరమల్లు శ్రీను, యర్రంశెట్టి శివకృష్ణ, యర్రంశెట్టి లక్ష్మణ్, కునకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరిలో సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ప్రారంభించిన లోకేష్

**చేనేత చీరను కొనుగోలు చేసి తన అభిమానాన్ని చాటుకున్న లోకేష్**

మంగళగిరి,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు, జొన్నాదుల సాయికుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. అనంతరం నందం అబద్దయ్య మనవడు జొన్నాదుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతల పట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మనఇల్లు -మన లోకేష్" 3వరోజు 624 మందికి పట్టాలు



మంగళగిరి,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మన ఇల్లు – మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. 3వరోజున సోమవారం మొత్తం 624మందికి మంత్రి లోకేష్ చేతులమీదుగా పట్టాలు అందజేశారు. తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231 మంది, తాడేపల్లి పద్మశాలి బజార్ కు చెందిన 127మంది, పెనుమాకకు చెందిన 179మంది, ఉండవల్లికి చెందిన 77మంది, ఇప్పటం గ్రామానికి చెందిన 10మందికి లోకేష్ శాశ్వత పట్టాలను అందజేశారు. తాడేపల్లి మండలం పెనుమాక వాసులకు పట్టాలు అందజేస్తున్న సమయంలో ఆ ప్రాంతవాసులు భావోద్వేగానికి గురయ్యారు. జై లోకేష్... లాంగ్ లివ్ లోకేష్ అంటూ పెద్దఎత్తున ప్రాంగణంలో నినాదాలు చేశారు. దశాబ్దాలుగా తాము ఎదురుచూస్తున్న పట్టాలను అందించడంతో వారంతా ఆనందంతో పొంగిపోయారు.

## గోపాలపురం కాలువలో స్నానానికి దిగి యువకుడు మృతి

రావులపాలెం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



: రావులపాలెం మండలం గోపాలపురం ప్రధాన పంట కాలువలో ఆదివారం స్నానానికి దిగి గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం మండలం ఈతకోట నెక్కంటి కాలనీకి చెందిన షేక్ ఖాదర్ వలీ (22) ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తుంటాడు. ఆదివారం అతను మరో ఇద్దరు యువకులతో కలిసి గోపాలపురం ప్రధాన పంట కాలువ ఆరు మామిళ్ళ రేవులో స్నానానికి దిగాడు. ప్రవాహ ఉధృతికి ఖాదర్ మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. ఈతకోట నెక్కంటి కాలనీకి చెందిన షేక్ బాజ్జీకి ఇద్దరు కుమారులు కాగా రెండో కుమారుడైన షేక్ ఖాదర్ వలీ ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం షేక్ రషీద్, బాలాజీ అనే ఇరువురు యువకులతో కలిసి తన మోటార్ సైకిల్ పై గోపాలపురంలోని కాలువలో స్నానానికి వెళ్ళాడు. ఈత కొడుతూ ప్రవాహ ఉధృతికి గల్లంతైన అతడు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాయుడు రాము తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ఏరియా ఆసుపత్రిలో తరలించారు.

## అంబేడ్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానం

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 7, ఈవేళ న్యూస్ :



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు ఏప్రిల్ 14, సోమవారం ఉదయం 9 గంటలకు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంస్య విగ్రహం వద్ద నిర్వహిస్తున్నామని దళిత నాయకులు కాశి నవీన్ కుమార్ అన్నారు. ఈ రోజు ఉదయం జిల్లా ఎస్.సి., ఎస్.టి. సంక్షేమ సంఘాలు, ప్రజా సంఘాలు, అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ, దళిత గిరిజన ఐక్యవేదిక సభ్యులు నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసుని కలిసి ఆహ్వానించారు. అనంతరం కాశి నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, అంబేడ్కర్ అభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.స్సి, ఎస్.టి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, మోమాటి సత్యనారాయణ, చాపల చినరాజు, ఏసురత్నం, మానుకొండ పెదరాజు, కప్పల వెలుగు కుమారి, మోతా నాగలక్ష్మి, తురకల నిర్మల, కానేటీ కృపామణి తదితరులు పాల్గొన్నారు.

# హిందువులు నిత్య చైతన్యవంతంగా ఉండాలి

**శ్రీరామ బైక్ ర్యాలీ ప్రారంభ సభలో విరజానంద, శ్యాం కుమార్ పిలుపు**

**పురవీధుల్లో కోలాహలంగా సాగిన శ్రీరామ శోభాయాత్ర**



రాజమహేంద్రవరం,ఏప్రిల్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హిందువులు నిత్య చైతన్యవంతంగా ఉండాలని కడప జిల్లా బ్రహ్మం గారి మఠానికి చెందిన స్వామి విరజానంద, అఖిల భారత ధర్మ జాగరణ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఒకప్పుడు ప్రపంచానికి మార్గ నిర్దేశనం చేసిన భారతదేశం దండయాత్రలు, దురాక్రమణల కారణంగా ఎంతో నష్టపోయిందని వారు పేర్కొన్నారు. శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యాన గత నాలుగేళ్లుగా శ్రీరామ నవమి నాడు చేస్తున్న శోభాయాత్రలో భాగంగా ఆదివారం స్థానిక పుష్కర్ ఘాట్ నుంచి శోభాయాత్ర కోలాహలంగా సాగింది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రారంభ సభకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ, రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు, జనసేన సిటీ ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ, డా పిల్లాడి పరమహంస, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక, రాజమండ్రి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ యెనుముల రంగబాబు, హీరాచంద్ జైన్, కురగంటి సతీష్, పొన్నాల లక్ష్మీ సంతోషి, యానాపు ఏసు, వీరా వీరాంజనేయులు, తదితరులు హాజరయ్యారు. స్వామి విరజానంద మాట్లాడుతూ హిందూ సమాజం నిద్రాణం నుంచి మేల్కొనాలన్నారు. రాముడు, కృష్ణుడు ధర్మం కోసం నిలబడ్డారని ఆయన సోదాహరణంగా పేర్కొంటూ ఇలాంటి జగద్గురువులను మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు దాటినా ఇంకా కొంతమంది పాత వాసనలు వదలడం లేదని ఆయన వాపోయారు. ప్రపంచమంతా సనాతన ధర్మం వైపు చూస్తుంటే, ఇక్కడ మాత్రం కొందరు కుంభకర్ణుని మాదిరిగా నిద్ర పోతున్నారని స్వామి విరజానంద పేర్కొంటూ, అలాంటి వారిని గుచ్చి గుచ్చి లేపాల్సిన అవసరం ఉందన్నారు. మనం సంఘటితంగా లేకపోతె ఎలాంటి ప్రమాదాలు పొంచి ఉంటాయో ఆయన కొన్ని సంఘటనలు ప్రస్తావిస్తూ వివరించారు. శ్యాం కుమార్ మాట్లాడుతూ వెయ్యేళ్ళుగా నిద్రాణంలో ఉన్న జాతి ఇప్పుడిప్పుడే మేల్కొంటోందన్నారు. గడిచిన వందేళ్లుగా హిందూ జాగృతం కోసం చేస్తున్న ప్రయత్నం మంచి ఫలితాలు ఇస్తోందని అన్నారు. ఆర్టికల్ 370రద్దు, అయోధ్యలో రామాలయ నిర్మాణం, ఇప్పుడు వక్ఫ్ బోర్డు చట్ట సవరణ హిందూ చైతన్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు పతివాడ రామరాజు అధ్యక్షత వహించారు. నూజిళ్ల శ్రీనివాస్ శోభాయాత్ర గీతిక ఆలపించారు. తొలుత చిన్నారులు నాట్య ప్రదర్శనలతో అలరించారు. శ్రీ అమ్మఒడి సేవా తరంగిణి వ్యవస్థాపక కార్యదర్శి అలికాని సత్య శివ కుమార్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అనంతరం పురవీధుల గుండా శ్రీరామ శోభా యాత్ర జై శ్రీరామ్ నినాదాల నడుమ సాగింది. బైక్‌లపై యువకులు, పెద్దలు, మహిళలు, పాల్గొన్నారు. కార్యదర్శి యడ్లపల్లి అయ్యప్ప ,సహ కార్యదర్శి న్యాయ వాది కె.ఎల్. భవానీ, కార్యవర్గ సభ్యులు గండేపూడి.సురేష్ , బండ్ల శంకర్, తాడోజు హరి, తాడోజు సాయి, కర్రి శ్రీనివాస్, పుల్లల చెరువు రామ గోపాల రెడ్డి, లంక చిన్న బాబు , కొత్త.సత్య , చిట్టిప్రోలు. లీలా శంకర్, దినేష్ లాల్,ఆత్కూరి.వెంకట రమణ, పిచ్చుక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఐపీఎల్ 2025 - 15 డేస్ రిపోర్ట్ కార్డ్:

# ఓడలు బండ్లు.. బండ్లు ఓడలైనయ్!

**హైదరాబాద్ : ఐపీఎల్ 2025 సీజన్‌లో కొత్త ఛాంపియన్‌ను చూస్తామా? పక్షం రోజులుగా జరిగిన మ్యాచులను చూస్తే పరిస్థితి అలాగే ఉంది. ఒక్కసారి టాప్-4లో నిలిచిన జట్లను చూస్తే నిజమేనేమోననిపిస్తుంది. మొన్నటివరకు ఈ జట్లను ఎవరూ పట్టించుకోలేదు. తొలి నాలుగులో 'ఆ మూడు' తప్పక ఉంటాయని వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. ఇలాంటివి చూసే 'ఓడలు బండ్లు .. బండ్లు ఓడలు అవుతాయ్' అన్న సామెత పుట్టుకొచ్చినట్లుంది.**




గత ఎడిషన్‌లో రఫ్ ఆడించిన టీమ్‌లు ఈసారి కుదేలవుతున్నాయి. మొన్నటివరకు తక్కువగా అంచనా వేసిన మరికొన్ని జట్లు మాత్రం ఉరికే ఉత్సాహంతో ముందుకుసాగుతున్నాయి. 'మనదే కప్' అని ఇంకెన్నిసార్లు చెబుతారంటూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ జట్టే ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. ఐదుసార్లు ఛాంపియన్‌లుగా నిలిచిన ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌కు కష్టకాలం తప్పడంలేదు. ఐపీఎల్‌లో రికార్డుల మీద రికార్డులు సాధించిన సన్‌రైజర్స్ పరిస్థితేంటో ప్రత్యక్షంగా చూస్తున్నాం. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ పడుతూ లేస్తూ ముందుకుసాగుతోంది. ఇక రాజస్థాన్ రాయల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరిస్థితి ఇందుకు భిన్నమేమీ కాదు.

**ఆ మూడు మినహా..**

ఐపీఎల్ 18వ సీజన్‌లో మూడు జట్లు మినహా మిగతావి కనీసం నాలుగు మ్యాచులు ఆడేశాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అయితే ఐదు మ్యాచులు ముగిశాయి. కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించి ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. దిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ మాత్రమే మూడేసి మ్యాచులు ఆడాయి. అక్షర్ పటేల్ సారథ్యంలోని దిల్లీ (6) అనూహ్యంగా మూడింట్లో గెలిచి అగ్రస్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ (6) నాలుగింట్లో మూడు గెలిచి రెండులోకి దూసుకొచ్చింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (4) తొలి రెండు మ్యాచుల్లో గెలిచి జోష్ మీదుంది. గత మ్యాచ్‌లోనూ ఓడినా... ఈసారి ఆర్సీబీని తక్కువగా అంచనా వేసేందుకు వీల్లేదు. ఓపెనర్లతోపాటు మిడిలార్డర్ బలంగా తయారైంది. గత సీజన్ వరకు బౌలింగ్‌లో ఇబ్బందిపడిన ఆర్సీబీ స్ట్రాంగ్ అయింది. భువీ చేరికతో జోష్ హేజిల్‌వుడ్, యశ్ దయాళ్ కూడిన పేస్ విభాగం పటిష్ఠంగా తయారైంది. ఇక కెప్టెన్సీని మార్చిన పంజాబ్ కింగ్స్ అందుకు తగినట్లుగానే ఫలితం రాబడుతోంది. శ్రేయస్ అయ్యర్ ముందుండి జట్టును గెలిపిస్తున్నాడు. మూడు మ్యాచుల్లో రెండు విజయాలు నమోదు చేసిన పంజాబ్ ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# ఒకదశలో ఆ నిర్ణయాన్ని జీర్ణించుకోలేకపోయా: సిరాజ్

**బెంగళూరు : ఐపీఎల్ 2025 సీజన్‌లో మహ్మద్ సిరాజ్ సూపర్ ప్రదర్శన చేస్తున్నాడు. గత సీజన్ ముందు వరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడిన సిరాజ్ పెద్దగా ప్రభావం చూపించలేదు. ఈసారి గుజరాత్ టైటాన్స్‌కు మారిపోయాడు. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై నాలుగు వికెట్ల ప్రదర్శన చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. మ్యాచ్ అనంతరం తన ప్రదర్శనతోపాటు భారత జట్టులో అవకాశం రాకపోవడంపైనా స్పందించాడు.**



"సొంత మైదానంలో ఆటడం ఎప్పుడూ స్పెషలే. ఆ అనుభూతి ప్రత్యేకంగా ఉంటుంది. ప్రేక్షకుల్లో నా కుటుంబసభ్యులు ఉన్నారు. గత సీజన్ వరకూ ఏడేళ్లపాటు ఆర్సీబీకి ఆడా. ఇప్పుడు నేను గుజరాత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నా. నా బౌలింగ్‌పై చాలా కఠినంగా శ్రమించా. అది నాకు చాలా మేలు చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడిన భారత జట్టుకు ఎంపిక కాలేనందుకు మనస్థాపానికి గురయ్యా. ఒక దశలో నేను ఆ నిర్ణయాన్ని జీర్ణించుకోలేకపోయా. కానీ, నేను కష్టపడేతత్వాన్ని మాత్రం వదల్లేదు. గతంలో నేను ఏం తప్పులు చేశానో.. వాటిపై దృష్టిపెట్టా. ఇప్పుడు నా బౌలింగ్‌ను ఆస్వాదిస్తున్నా. భారత జట్టులో నిలకడగా ఆడుతూ ఉన్నప్పుడు నన్ను తొలగించడంపై అందరిలోనూ అనుమానాలు రావడం సహజమే. ఛాన్స్ రాకపోయినా నన్ను నేను ఉత్సాహపరుచుకుంటూ ముందుకుసాగాను. ఐపీఎల్‌లో ఆడేందుకు సిద్ధమై వచ్చా. అనుకున్నవిధంగా మైదానంలో ఆటతీరును అమలుచేయగలిగితే ఆటోమేటిక్‌గా వికెట్లు వాటంతటవే వస్తాయి. వికెట్‌కు ఇరువైపులా స్వింగ్ చేస్తే ఆ ఫీలింగ్ భలేగా ఉంటుంది" అని సిరాజ్ వెల్లడించాడు.

### బౌలర్లే గేమ్ ఛేంజర్లు: గిల్

"టీ20ల్లో బ్యాటర్ల కంటే బౌలర్లే గేమ్ ఛేంజర్లు. ఎక్కువమంది బ్యాటర్ల గురించే చర్చిస్తారు. కానీ, బౌలర్లు జట్టును గెలిపిస్తారనేది కాదనలేని సత్యం. మేం మైదానం నలువైపులా షాట్లు కొట్టేందుకు ప్రయత్నించాం. వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా ఆడాడు. ముంబయితో మ్యాచ్‌లోనూ అతడు సిద్ధమైనప్పటికీ ఇంపాక్ట్ రూల్‌తో వేరొకరిని బరిలోకి దింపాల్సి వచ్చింది. మేమిద్దరం కనీసం 40 పరుగుల భాగస్వామ్యం వచ్చాక మ్యాచ్ మాదేనని భావించాం. బౌలింగ్‌లో సిరాజ్ ఎనర్జీ సూపర్" అని గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు.

# ఐపీఎల్‌కు రిటైర్మెంట్ అంటూ వార్తలు..

## క్లారిటీ ఇచ్చిన ధోనీ

చెన్నై : చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని శనివారం వార్తలొచ్చాయి. చెపాక్ వేదికగా దిల్లీ క్యాపిటల్స్, చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌ను వీక్షించేందుకు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవకీదేవీ స్టేడియానికి వచ్చారు. సాధారణంగా వారు మ్యాచ్‌లు చూసేందుకు రారు. కానీ దిల్లీ మ్యాచ్‌కు రావడంతో మాహీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కథనాలు పుట్టుకొచ్చాయి. మ్యాచ్ అనంతరం ధోనీ ఆ ప్రకటన చేయకపోవడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ధోనీ.. తన రిటైర్మెంట్ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని పేర్కొన్నాడు.



**ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేనింకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి సమీక్షించుకుంటా. ప్రస్తుతం నాకు 43 ఏళ్లు. జులైలో 44వ ఏటలోకి అడుగుపెడతా. ఇంకా ఆడాలా?వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల సమయం ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు.. నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తోందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు ఇదే విధానాన్ని కొనసాగిస్తా**

**- మహేంద్ర సింగ్ ధోనీ**

ఇక, ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. తొలి మ్యాచ్‌లో ముంబయిపై గెలిచిన సీఎస్కే.. తర్వాత వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. చెన్నై తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న చండీగఢ్ వేదికగా జరగనుంది.

# బుమ్రా ఫస్ట్ బాల్‌ను

## సిక్స్ లేదా ఫోర్ కొడతాం: టిమ్ డేవిడ్



**ముంబయి : మూడు నెలల తర్వాత మైదానంలోకి దిగేందుకు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా సిద్ధమవుతున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఇవాళ ముంబయి ఇండియన్స్ తలపడనుంది. అయితే, బుమ్రా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తామని ఆర్సీబీ ఆటగాడు టిమ్ డేవిడ్ వ్యాఖ్యానించాడు. గత సీజన్ వరకూ వీరిద్దరూ ముంబయి ఫ్రాంచైజీకే ఆడిన సంగతి తెలిసిందే.**


"జస్‌ప్రీత్ బుమ్రా అద్భుతమైన యార్కర్లను అడ్డుకోవడం చాలా కష్టం. గొప్ప జట్లపైనా.. గొప్ప క్రికెటర్లతో మ్యాచ్‌లో నాణ్యమైన క్రికెట్ ఆడితే ఆ ఫీలింగ్ విభిన్నంగా ఉంటుంది. అత్యుత్తమంతోనే సవాల్ ఉండాలని కోరుకుంటా. ఈ మ్యాచ్ కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నా. టోర్నీలో పైకి వెళ్లాలంటే కఠినమైన ప్రత్యర్థులను అధిగమించాల్సిందే. జస్‌ప్రీత్ బుమ్రా ఆడతాడని భావిస్తున్నా. మేం ఎవరు అతడిని ఎదుర్కొన్నా తొలి బంతికే ఫోర్ లేదా సిక్స్ కొట్టేందుకు ప్రయత్నిస్తాం. అతడు మళ్లీ మైదానంలోకి దిగడం చాలా ఆనందంగా ఉంది. బుమ్రా రాకతో మ్యాచ్ మరింత రసవత్తరంగా మారనుంది. మళ్లీ ముంబయికి రావడం బాగుంది. ఇక్కడ నాకు చాలా జ్ఞాపకాలు ఉన్నాయి. చాలామంది మంచి స్నేహితులు ఉన్నారు. ఐపీఎల్ కొత్త సైకిల్‌లో ఇదొక ఆసక్తికరమైన అనుభవం" అని టిమ్ డేవిడ్ తెలిపాడు.

### ముంబయికి కీలకం.. గెలిస్తే టాప్‌లోకి ఆర్సీబీ

ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ నాలుగు మ్యాచులు ఆడింది. కేవలం ఒక్క విజయం మాత్రమే నమోదు చేసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు ఉండాలంటే ఇక నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాల్సిన పరిస్థితి. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాత్రం మూడు మ్యాచుల్లో రెండింట్లో విజయం సాధించి టాప్-4లో కొనసాగుతోంది. ఇప్పుడీ మ్యాచ్‌లో గెలిస్తే అగ్రస్థానానికి చేరుకుంటుంది. 'ఈసారి కప్ మనదే' అనే అభిమానుల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఆర్సీబీకి ఇదొక చక్కటి అవకాశం. ఇక బెంగళూరు ఓపెనర్లు ఫిల్ సాల్ట్ - విరాట్ కోహ్లీని బుమ్రా ఎలా ఎదుర్కొంటాడనేది కూడా ఆసక్తికరంగా మారనుంది.

# ఆ ధరకు అర్హుడినే

## యజ్వేంద్ర చాహల్



**బెంగళూరు: ఐపీఎల్-18లో తనకు పలికిన ధరకు అర్హుడినేనని పంజాబ్ కింగ్స్ లెగ్‌స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ అన్నాడు. రూ.18 కోట్లకు పంజాబ్‌కు సొంతమైన చాహల్.. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌ల్లో సత్తా చాటలేకపోయాడు. ధారాళంగా పరుగులిచ్చుకున్న అతను.. కేవలం ఒక్క వికెట్టే పడగొట్టాడు. దీంతో సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వస్తుండడంతో చాహల్ స్పందించాడు.**

"పంజాబ్ ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడి రెండింట్లో గెలిచింది. టోర్నీ మొదలై ఎన్నో రోజులు కాలేదు. ఇప్పుడిప్పుడే లయ అందుకుంటున్నా. నా ప్రదర్శన అనేది తర్వాత విషయం. ఒకవేళ నేను ఒక్క వికెట్ పడగొట్టకపోయినా.. పంజాబ్ టైటిల్ గెలిస్తే నేనేం చింతించను. ఎందుకంటే మా జట్టు గెలుపు కీలకం. ఇక ఈ సీజన్లో నాకు దక్కిన ధరకు అర్హుడినే. ఒకసారి మైదానంలోకి దిగిన తర్వాత ఎంత ధర వచ్చింది.. ఎంత నష్టపోయాం ఇలాంటి విషయాలు ఆలోచించం" అని చాహల్ పేర్కొన్నాడు.

భారత్‌కు పునరాగమనం చేసే విషయం తన చేతుల్లో లేదని.. క్రికెట్‌ను ఆస్వాదిస్తూ సాగుతున్నానని చాహల్ అన్నాడు. "భారత్‌కు పునరాగమనం చేయడం గురించి ప్రస్తుతం ఆలోచించట్లేదు. అది నా చేతుల్లో లేదు. గతేడాది మొత్తం టీమ్‌ఇండియా ప్రాతినిధ్యం వహించలేదు. కానీ టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కింది. అందుకే ఈ విషయం గురించి ఆలోచించి ఒత్తిడి పెంచుకోవాలని అనుకోవట్లేదు. ప్రస్తుతం క్రికెట్‌ను ఆస్వాదిస్తూ ముందుకు సాగుతున్నా" అని చాహల్ అన్నాడు. తన స్నేహితుడు కుల్‌దీప్ యాదవ్ స్థిరంగా రాణించడం చాలా సంతోషంగా ఉందని.. ప్రస్తుతం అతడు ప్రపంచ నంబర్‌వన్ మణికట్టు స్పిన్నర్ అని చాహల్ పేర్కొన్నాడు.



# విమర్శలు తిప్పికొట్టిన నటి మాళవిక

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ మరియు మాళవిక మోహనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం హృదయపూర్వం. ఈ చిత్రం ద్వారా సత్యన్ అంతికాడ్ దర్శకత్వంలో మోహన్‌లాల్ మరియు సత్యన్ 18వ సారి కలిసి పని చేస్తున్నారు. హృదయపూర్వం చిత్రంలో మోహన్‌లాల్ సందీప్ బాలకృష్ణన్ అనే పాత్రను పోషిస్తున్నారు. ఈ కథను అఖిల్ సత్యన్ రాయగా, స్క్రీన్‌ప్లేను టి.పి. సోను అందించారు. మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తున్నారు. సంగీత, లాలు అలెక్స్ వంటి ప్రముఖులు కూడా ఈ చిత్రంలో భాగంగా ఉన్నారు. ఈ చిత్రంలో మోహన్‌లాల్ మరియు మాళవిక మోహనన్ మధ్య వయస్సు వ్యత్యాసం గురించి సోషల్ మీడియాలో చర్చ జరిగింది. ఒక నెటిజన్, 65 ఏళ్ల వ్యక్తి 30 ఏళ్ల మహిళ ప్రేమ పాత్రలో నటించడం ఏమిటి? అని ప్రశ్నించారు. దీనికి మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ %ః% సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. మాళవిక, ఇది ప్రేమ కథ అని మీకు ఎవరు చెప్పారు? మీ అర్థసిద్ధ, ఆధారరహిత ఊహలతో మనుషులను మరియు సినిమాను తీర్పు చేయడం ఆపండి అని సమాధానమిచ్చారు. మొత్తానికి, హృదయపూర్వం చిత్రం మోహన్‌లాల్ మరియు మాళవిక మోహనన్ మధ్య వయస్సు వ్యత్యాసంపై చర్చలను తెచ్చింది, కానీ మాళవిక తన సమాధానంతో ఈ వివాదానికి ముగింపు పలికారు.

# దండోరా' సెకండ్ షెడ్యూల్..

## షూటింగ్‌లో విలక్షణ నటుడు శివాజీ



నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించింది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ నటుడు శివాజీ పాల్గొంటున్నారు. నైంటీస్, కోర్ట్ వంటి డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకులను అలరించిన ఈ వెర్సటైల్ యాక్టర్ ఇప్పుడు దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ బీట్ వీడియోకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు..ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, గ్యారీ బి.హెచ్ ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ స్టీవ్‌సన్ పెరెజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.

# గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ విడుదల

## మాస్ మసాలా డోస్‌తో 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ తన ఫ్యాన్స్‌కు మరోసారి ఓ పవర్‌ఫుల్ గిఫ్ట్ ఇవ్వబోతున్నారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' పేరుతో తెరకెక్కుతున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ ఈ ఏడాది ఏప్రిల్ 10న గ్రాండ్‌గా విడుదల కాబోతున్నది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తీస్తున్న ఈ సినిమా ఇప్పటికే టీజర్, పోస్టర్, టాక్స్‌తో మంచి బజ్ సొంతం చేసుకుంది. తాజాగా విడుదలైన తెలుగు ట్రైలర్ మాస్ ప్రేక్షకుల్లో సంచలనం రేపుతోంది. ఈ సినిమాలో అజిత్ మూడు భిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నారనే వార్త ఇప్పటికే ఫ్యాన్స్‌లో ఉత్సాహాన్ని రేపింది. ఒకే సినిమాలో గుడ్, బ్యాడ్, అగ్లీ అనే ముగ్గురు విభిన్న గుణాలున్న పాత్రలను పోషించబోతుండటంతో సినిమా పేరుకే న్యాయం చేయనుంది. ట్రైలర్‌లో అజిత్ యాక్షన్, స్టైల్, డైలాగ్స్ అన్ని మాస్ లెవల్లో ఉన్నాయి. ఫైట్ సీన్స్‌లోని బిల్డప్, డైలాగ్ డెలివరీ చూస్తే అభిమానులు థియేటర్లలో కేరింతలు కొట్టే సన్నివేశాలు కనిపిస్తున్నాయి. త్రిషతో అజిత్ జోడీ అంటే కోలీవుడ్ అభిమానులకు స్పెషల్ కనెక్ట్ ఉంటుంది. గతంలో ఎన్నో సూపర్ హిట్ మూవీస్‌లో కలిసి నటించిన ఈ జంట ఈ సినిమా కోసం మరోసారి కలిసారు. ట్రైలర్‌లో త్రిష తన గ్లామర్, గ్రేస్‌తో ఆకట్టుకుంటోంది. ఆమె పాత్రకు మంచి వెయిట్ ఉన్నట్టు టీజర్‌లో హింట్ ఇచ్చారు. కేవలం రొమాన్స్ కోసమే కాదు, కథలో కీలక మలుపు తిరిగే వ్యక్తిగా కూడా త్రిష పాత్ర ఉండే అవకాశం ఉంది. ఇటీవల విలన్ పాత్రల్లో ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ దాస్ ఈ సినిమాలో అజిత్‌కు ప్రధాన శత్రువుగా కనిపించబోతున్నారు. ఆయన డీప్ వాయిస్, అగ్రెసివ్ లుక్స్ పాత్రకు మరింత బలాన్నిస్తాయి. మరోవైపు, తెలుగు ప్రేక్షకులకు హాస్య నటుడిగా సుపరిచితమైన సునీల్ కూడా ఈ సినిమాలో విలన్‌గా కనిపించనుండడం విశేషం. ఇప్పటికే 'పుష్ప', 'జైలు' లాంటి చిత్రాల్లో నెగటివ్ షేడ్స్ చూపిన సునీల్, ఈ సినిమాలో పూర్తి స్థాయి గ్రే షేడ్ పాత్రలో మెరవనున్నారు. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్ ఈ సినిమాకు బ్యాక్‌బోన్ లా పనిచేస్తున్నారు. టీజర్, ట్రైలర్‌కి అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చూస్తే, థియేటర్‌లో ఎమోషనల్, యాక్షన్ సీన్లకు మంచి ఎఫెక్ట్ రావడం ఖాయం. పాటలు ఇంకా రిలీజ్ కాకపోయినా, అనిరుధ్ స్థాయిలో ఒక మ్యూజికల్ ట్రీట్ ఖాయమనే నమ్మకం అభిమానుల్లో ఉంది. కెమెరామేన్, ఎడిటర్, ఆర్ట్ డైరెక్టర్ వంటి టెక్నికల్ టీం ఈ సినిమాను ఒక విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌లా మార్చడానికి నిఖార్సైన కృషి చేశారు. ట్రైలర్‌నే తీసుకుంటే, ఫ్రేమ్ కంపోజిషన్, కాలర్ టోన్, యాక్షన్ కొరియోగ్రఫీ అన్నీ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌కి తాకేలా ఉన్నాయి. ఎడిటింగ్ కట్ కూడా చాలా షార్ప్‌గా ఉండటం గమనార్హం.




# 'పోలీస్ వారి హెచ్చరిక'లో పాట విడుదల



అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్థన్ నిర్మించారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను సీనియర్ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ ఆవిష్కరించారు. 'సుబ్బారావు నా కోసం చీర తెచ్చాడు. అప్పారావు నా కోసం పూలు తెచ్చాడు' అనే సాహిత్యంతో కూడిన పాటకు గజ్వేల్ వేణు సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ ఏ సినిమాకైనా పాటలే ప్రాణమన్నారు. కొన్ని సినిమాలకు ఒక పాట హిట్టయ్యి అది జనబాహుళ్యంలోకి వైరల్ అయితే చాలు ఆ సినిమా సక్సెస్ అనే మైలు రాయి చేరుతుందని ఇటీవల విడుదలై సక్సెస్‌ను సాధించిన సినిమాలు రుజువు చేశాయన్నారు. చిత్ర కథానాయకుడు సన్నీ అఖిల్, దర్శకుడు బాబ్జీ, నిర్మాత బెల్లి జనార్థన్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సినిమాలో హిమజ, జయ వాహిని, అజరుఘోష్, షాయాజీషిండే, రవి కాలే, శుభలేఖ సుధాకర్, కాశీవిశ్వనాథ్, జబర్దస్త్ వినోద్‌బీ పవన్, శాంతిస్వరూప్ నటించారు.







# ఛీఛీ అందరి ముందు అలా అనేసిందేంటి..?

## 'బేబి' నోట బూతు మాట..

భీమవరంలో జరిగిన 'జాక్' మూవీ ఈవెంట్లో వైష్ణవి చైతన్య నోట బూతు మాట వినిపించింది. భీమవరం అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. పక్కనే ఉన్న సిద్ధూ ఇది భీమవరం అని చెప్పి వెళ్లిన తర్వాత.. హెూ %ఖీలిలిఎ% అని అనేసింది. మైక్ ఆన్‌లోనే ఉండటంతో అంతా షాకైపోయారు. సిద్ధూ జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య కలిసి జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'జాక్'. ఈ చిత్రం ఏప్రిల్ 10న గ్రాండ్ లెవెల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మూవీ యూనిట్ ప్రమోషన్స్ వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే హీరో, హీరోయిన్ కలిసి పలు ఫేమస్ జిల్లాల్లో సందడి చేస్తున్నారు. రీసెంట్‌గా భీమవరంలో హెూరెత్తించారు. ప్రమోషన్లలో భాగంగానే విష్ణు కాలేజీలో ఒక ఈవెంట్ ఏర్పాటు చేశారు. అందులో హీరో సిద్ధూ, హీరోయిన్ వైష్ణవి చైతన్యతో పాటు మూవీ యూనిట్ పాల్గొంది. ఈ సందర్భంగా ఆ కాలేజీ స్టూడెంట్స్‌తో ఇంటరాక్ట్ అయ్యారు. ఇందులో 'బేబీ' బ్యూటీ వైష్ణవి చైతన్య ఎన్నో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. స్టేజ్‌పై వైష్ణవి మాట్లాడుతూ.. స్టూడెంట్ లైఫ్ గురించి ఎన్నో విషయాలు తెలిపారు. అలాగే తనపై స్టూడెంట్స్ చూపిస్తున్న ప్రేమ, అభిమానాలకు ధన్యవాదాలు తెలిపింది. వారి ప్రేమ, ఎనర్జీ గురించి పొగిడేసింది. అదే ఊపులో ఈ ఈవెంట్ ఏర్పాటు చేసింది భీమవరంలో అనేది మర్చిపోయి.. రాజమండ్రి అని అనేసింది. దీంతో స్టూడెంట్స్ అందరూ ఒక్కసారిగా అరవడం మొదలెట్టారు. అదే సమయంలో స్టేజ్‌పైనే ఉన్న హీరో సిద్ధూ.. వైష్ణవి వద్దకు వచ్చి ఇది భీమవరం అని చెప్పి వెళ్లాడు. అలా సిద్ధూ చెప్పిన తర్వాత వైష్ణవి ఒక్కసారి హెూ %ఖీలిలిఎ% అని అనేసింది. అది కూడా మైక్ ఆఫ్ చేయకుండా అనేయడంతో అందరికీ వినిపించేసింది. చివరకు ఎలాగోలా కవర్ చేసింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# బాలీవుడ్‌లోకి పవన్ కళ్యాణ్ హీరోయిన్ ఎంట్రీ



వకీల్‌సాబ్‌తో ఫేమ్ సంపాదించుకున్న తెలుగమ్మాయి అనన్య నాగళ్ల బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఏకంగా లేడీ ఓరియెంటెడ్ సినిమాతోనే ఎంట్రీ ఇస్తోంది. అయితే ఈ చిత్రానికి రాకేష్ జగ్గి దర్శకత్వం వహిస్తుండగా, ఇమ్మత్ లడుమోర్ నిర్మిస్తున్నారు. తెలుగు అమ్మాయి అనన్య నాగళ్ల ఇండస్ట్రీలో రాణిస్తోంది. వరుస సినిమాలో అదరగొడుతుంది. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ.. నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అయితే ఈ వకీల్‌సాబ్ హీరోయిన్ ఇప్పుడు బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోందని టాక్. ఏకంగా లేడీ ఓరియెంటెడ్ చిత్రంతో ఆమె బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఈ చిత్రానికి రాకేష్ జగ్గి దర్శకత్వం వహిస్తుండగా, ఇమ్మత్ లడుమోర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అనన్య ఓ ట్రైబల్ అమ్మాయిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. అనన్య నాగళ్ల సాఫ్ట్‌వేర్ జాబ్ వదులుకుని షాదీ అనే షార్ట్ ఫిల్మ్‌తో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మల్లేశం సినిమాతో వెండితెరపై కనిపించింది. ఇలా ఆమెకు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్‌లో ఛాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అనన్య నటనకు మంచి మార్కులు పడ్డాయి. అప్పటి నుంచి కంటెంట్ ఉన్న సినిమాలు ఎంచుకుంటూ టాలీవుడ్‌లో రాణిస్తోంది. ఇది కూడా చూడండి: 57ఏళ్ల వయసులో ఇదేం బుద్ధి.. లవర్ తండ్రి అస్థికలతో బ్లాక్‌మెయిల్ 'వస్తేనే ఇస్తా'ఇదిలా ఉండగా అనన్య నాగళ్ల సోషల్ మీడియాలో క్షూడా యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడూ ఫొటోలు షేర్ చేస్తుంటుంది. ఇటీవల రామనవమి సందర్భంగా కూడా ఫొటోలు షేర్ చేసింది. ఈ ఫొటోలు కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339